దేశానికి విజ్ఞానవంతులు అవసరం

- ఆలోచించి ఓటు వేయండి

- మాజీ కేంద్రమంత్రి అశోక్ విజ్ఞప్తి

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: దేశానికి విజ్ఞానవంతుల పాలన అవసరమని, పట్టభద్రుల ఎన్నికలలో విజ్ఞానవంతుడైన వేపాడ చిరంజీవిరావుకు పట్టభద్రులంతా ఓటు వేయాలని టిడిపి పోలీట్ బ్యూరో సభ్యుడు, మాజీ కేంద్రమంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు విజ్ఞప్తి చేశారు. అశోక్ బంగ్లాలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టభద్రులు ఎన్నికలలో ఎటువంటి అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా ఓటు వేసి, విజ్ఞానవంతులైన అభ్యర్థిని ఈ దేశానికి అందించాలని ఆయన కోరారు. టిడిపి బలపరిచిన విద్యావంతుడు, వేలాది మంది ఉత్తమ విద్యార్థులను తయారుచేసిన వేపాడ చిరంజీవిరావు మాస్టారికి పట్టభద్రులు ఆలోచించి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కంది చంద్రశేఖర్, ప్రసాదుల వరప్రసాద్, ఆల్తి బంగారు బాబు, ఎమ్మెస్ ఎన్ రాజు పాల్గొన్నారు.

వేతనాలకై గ్రీన్ అంబాసిడర్ల నిరసన

విశాలాంధ్ర-గుర్ల: మండల కేంద్రంలో 42 గ్రామాలకు చెం దిన గ్రీన్ అంబా సిడర్ శుక్రవారం నిరసన చేపట్టారు. వేతనాలు సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు ఏఐటియుసి జిల్లా కన్వీనర్ పురం అప్పారావు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు ప్రభుత్వం మా పారిశుద్ధ కార్మికులు డిమాండ్ చెల్లించే వరకు రిలే నిరాహార దీక్ష చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బొత్స పొలి రాజు, కార్యదర్శి దాసరి పుదయ్య, అయ్యప్ప, కెల్ల రాము, కార్మికులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకై నేటి యువత కృషి చేయాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-బొబ్బిలి : అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రి బాయి పూలే 126 వ వర్ధంతి సందర్భంగా అఖిల భారత విద్యార్థి సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి బోను రవి కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా అఖిలభారత విద్యార్థి సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి బోను మాట్లాడుతూ దేశంలో నిమ్న వర్గాల అభ్యున్నతికై స్త్రీలకు విద్య ఒక్కటే మార్గమని విజ్ఞానం అందించడానికి ప్రతి మహిళ చదువుకోవడానికి చదువు ఒక్కటే మార్గమని నమ్మి జీవితాన్ని మొత్తం సంఘ సంస్క రణకు అంకితం చేసిన చదువుల తల్లి సావిత్రి బాయి పూలే చేసిన సేవలు నేటి తరానికి ఆదర్శం అని అన్నారు. లింగ వర్ణ కుల మత భేదాలు లేని సమాజం కోసం నేటి యువత యువకులంతా సిపిఐ , అఖిల భారత విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో ముందుకు రావాలని కోరారు. సావిత్రిబాయి పూలే ఆశయాలను సాధిస్తామని వివరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు నవీన్,దిలీప్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

10 పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలి

- విద్యార్థులను ఒత్తిడికి గురిచేయవద్దు

- కలెక్టర్ సూర్యకుమారి

విశాలాంధ్ర-విజయనగరం: ఏప్రిల్ లో జరగనున్న 10 వ తరగతి పరీక్షలలో జిల్లాలో శత శాతం ఉత్తీర్ణత సాధించే దిశ గా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. సూర్య కుమారి తెలిపారు. ప్రీ ఫైనల్ పరీక్షల్లో. విద్యార్థుల మార్కులను బట్టి సబ్జెక్ట్ వారీగా విశ్లేసించుకొని ఫలితాలు మెరుగ్గా వచ్చేలా చూడాలని తెలిపారు. శుక్రవారం టీమ్ కాన్ఫరెన్స్ ద్వారా మోడల్ స్కూల్స్, కెజిబివి, ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్ తో మాట్లాడారు. ప్రీఫైనల్ పరీక్ష ల్లో సబ్జెక్ట్ వారీగా ఫెయిల్ అయిన వారు ఏ కారణంగా ఫెయిల్ అయ్యారని వివరణ అడిగారు. ఏ ఏ సబ్జెక్టుల్లో వెనకబడి ఉన్నారో వారి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, అదనపు ప్రిపేరేషన్ తరగతులను నిర్వహించాలని ఆదేశించారు. ప్రాక్టీస్ సెషన్ పేరు తో పిల్లల పై అధిక వత్తిడి పెట్టవద్దని, వారి సమర్ధతను బట్టి దగ్గరే వుండి వారిని చైతన్య పరచి, వారితో చదివించాలని స్పష్టం చేసారు. ఉన్నత చదువులు చదివే స్థోమత, సమర్ధత లేని వారికి పాలిటెక్నిక్ కు అప్లై చేయించాలని అన్నారు. కెరీర్ గైడెన్స్ పై కూడా వారికి అవగాహన కలిగించాలన్నారు. టెన్త్, ఇంటర్ విద్యార్థులకు అవసరమగు కాస్ట్ సర్టిఫికెట్ల కోసం సచివాలయంలో ఇపుడే దరఖాస్తు చేయాలని, తదుపరి అడ్మిషన్స్ కు ఇబ్బంది లేకుండా ఉండేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో డి.ఈ.ఓ లింగేశ్వర రెడ్డి, జిల్లా సోషల్ వెల్ఫేర్ రేసిడెంటిల్ స్కూల్స్ కోర్డినేటర్ చంద్రావతి, కెజిబివి , మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

ప్రేమ వేధింపులు తాళలేక యువతి ఆత్మహత్య

విశాలాంధ్ర-జామి: తనను పెళ్లి చేసుకోవాలని ఓ యువకుడు, అతని కుటుంబ సభ్యులు చేస్తున్న వేధింపులకు తట్టుకోలేక ఓ యువతీ ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం ఉదయం జరిగింది. విజయనగరం రైల్వే ఎస్సై చెల్లూరి శ్రీనివాసరావు తెలిపిన వివరాల మేరకు మండలంలోని భీమసింగి పంచాయతీ కొత్త భీమసింగిలో నివసిస్తున్న బోనిమద్దిల జగదీశ్వరి(20) పాత భీమసింగి జంక్షన్లో సెల్ పాయింట్ నిర్వహిస్తున్న చిన్ని కోటి అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో కొద్ది రోజుల నుంచి చిన్ని కోటి, అతని కుటుంబ సభ్యులు జగదీశ్వరిని పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేస్తున్నారు. కానీ ఆమె పెళ్లికి నిరాకరించడంతో నీ వీడియోలు, రికార్డింగ్లు ఉన్నాయని చిన్నికోటి అతని కుటుంబ సభ్యులు బెదిరింపులకు దిగారు. దీంతో భయాందోళనకు చెందిన జగదీశ్వరి గ్రామానికి సమీపంలో ఉన్న రైల్వే ట్రాక్ వద్దకు వెళ్లి రైలు కింద పడి మృతి చెందింది. స్థానికులు గమనించి ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. జగదీశ్వరి కొత్త భీమ సింగి గ్రామంలోని విశ్వబ్రాహ్మణ కుటుంబానికి చెందినది కాగా, చిన్ని కోటి వెన్నుపాడు గ్రామానికి చెందిన ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన వాడు. కొన్నాళ్లు వీరిద్దరి మధ్య సన్నిహితంగా ఉండేదని ఇదే ఇప్పుడు కొంప ముంచిందని స్థానికులు చెప్పు కోవడం విశేషం. సంఘటన సమా చారాన్ని అందుకున్న విజయనగరం రైల్వే పోలీసులు ఎస్సై చెల్లూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పరిశీలన చేశారు. శవ పంచనామా అనంతరం మృతదేహాన్ని విజయనగరం జిల్లా ఆసుపత్రికి తరలించారు. జగదీశ్వరి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రైల్వే ఎస్సై తెలిపారు.

చీపురుపల్లి ప్రజలకు తీవ్ర అన్యాయం : కిమిడి నాగార్జున

విశాలాంధ్ర-చీపురుపల్లి: ఆర్ఈసీఎస్ను ఈపీడీసీఎల్లో విలీనం చేసి రైతులకు తీవ్ర అన్యాయం చేసారని చీపురుపల్లి నియోజకవర్గ ఇంచార్జి కిమిడి నాగార్జున అన్నారు. శుక్రవారం చీపురుపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేఖర్ల సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ జిల్లా మొత్తం 30 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉంటే, ఒక్క చీపురుపల్లి ఆర్ఈసీఎస్ పరిధిలోనే వది వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయన్నారు. ఇలా రైతులకు ఎంతో ఉపయోగపడే ఆర్ఈసీఎస్ సంస్థను ఏపీఈపీడీసీఎల్ లో విలీనం చేసి చీపురుపల్లి నియోజకవర్గ రైతన్నలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. రెస్కో సంస్థలో 59 ఉద్యోగాలు నియామకం లో అవినీతి జరిగిందని సొంత పార్టీ ప్రజా ప్రతినిధులు ఆరోపించారు అని గుర్తు చేశారు. ఆర్ఈసీఎస్ ను విలీనం చేయొద్దని ప్రజలతో కలసి తెలుగుదేశం పార్టీ పోరాడిందని, ప్రజాపోరాటానికి మంత్రి బొత్సా మద్దతు తెలుపగపోగా, విలీనం చేయడంలో భాగమయ్యారని దుయ్యబట్టారు. దీంతో మంత్రి బొత్సా చీపురుపల్లి నియోజకవర్గ ప్రజల ఆగ్రహానికి గురవుతారని అన్నారు. కార్యక్రమంలో రౌతు కాము నాయుడు, దన్నాన రామ చంద్రుడు, శనపతి శ్రీను, దన్నాన సూరప నాయుడు,గవిడి నాగరాజు, జబఅరతి సాహు, రెడ్డి లక్ష్మణరావు, మీసాల శ్రీధర్ నాయుడు, రేగిడి వాసు, గడే సన్యాసప్పాల నాయుడు, మీసాల కాశీ, వెంపడావు లక్ష్మనాయుడు, చైతన్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

విశాలాంధ్ర-నెల్లిమర్ల: మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని సెంచూరియన్ విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజు అన్నారు. శుక్రవారం ఆయన సెంచూరియన్ విశ్వవిద్యా లయంలో అంతర్ విశ్వ విద్యాలయాల క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో రాణించాలన్నారు. క్రీడలు మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉల్లాసంగా ఉత్సాహంగా ఉంచేందుకు ఉపయోగపడతాయన్నారు. ఈ నెల 13వ తేదీ వరకు వివిధ రకాల క్రీడా పోటీలు ఉంటాయన్నారు. అన్ని రకాల అథ్లెటిక్ పోటీలతోపాటు కబడ్డీ, ఖోఖో, బాస్కెట్ బాల్, వాలీబాల్, త్రో బాల్, ఫుట్ బాల్, క్రికెట్, యోగా, కత్తి యుద్ధం, లాన్ టెన్నిస్, టేబుల్ టెన్నిస్, చెస్, తదితర పోటీలు ఉన్నాయన్నారు. ఈ పోటీలలో విజేతలకు బంగారు పతకా లను అందజేస్తామన్నారు. ఎక్కువ బంగారు పతకాలు సాధించిన వారికి అధనంగా తాను రూ.5వేలు నగదు ప్రోత్సాహకాన్ని అందజేస్తామన్నారు. అనంతరం 100 మీటర్ల పరుగు పందెం పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా గ్రామ తరంగ్ మేనేజింగ్ డైరెక్టర్ బాబు శంకర్, ఒడిశా క్యాంపస్ నుంచి అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ డాక్టర్ దుర్గా ప్రసాద్ పాడి, స్పోర్ట్స్ డైరెక్టర్ రబి నారాయణ్ రౌత్రే, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ఎస్ వర్మ, డాక్టర్ సన్నీ డియోల్, స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ నారాయణతోపాటు పర్లాకిమిడి, రాయగడ, ఒడిశా, చత్రపూర్, బోలాంగీర్, గోపాల్ పూర్, విజయనగరం క్యాంపస్ నుంచి పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్ను తహశీల్దార్ పరిశీలన

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో శుక్రవారం తహశీల్దార్ డీ.రాజేశ్వరావు ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భంగా తెర్లాం మండలం లో గల పోలింగ్ స్టేషన్ నెం 95 ను తనిఖీ చేసారు. ఈ సంధర్భంగా ఎన్నిక నిర్వహించవలసిన పోలింగ్ బూత్ యొక్క పరిసరాలను తనిఖీ నిర్వహించి తదుపరి స్కూల్ హెడ్ మాస్టర్ కి పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ, పోలీస్ వారు హాజరయ్యారు.

ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు ఆపాలి

- సీఎం ఇచ్చిన మాట మేరకు సీపీఎస్ ను రద్దు చేయాల్సిందే

- ర్యాలీలో సీపీఐ, సీపీఎం నేతల డిమాండ్

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ప్రభుత్వ ఉద్యోగులపై దాడులను ఆపాలని, సీఎం జగన్ ఇచ్చిన మాట మేరకు సీపీఎస్ ను రద్దు చేయాల్సిందేనని సీపీఐ, సీపీఎం నేతలు డిమాండ్ చేశారు. వామపక్ష రాష్ట్ర నాయకత్వాల పిలుపుమేరకు ఎస్.కోట పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి దేవి జంక్షన్ వరకు ర్యాలీ కార్యక్రమాన్ని సీపీఎం జిల్లా నాయకులు తమ్మినేని సూర్యనారాయణ, సీపీఐ జిల్లా నాయకులు దేగల అప్పలరాజు, మద్ది కృష్ణ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ, సీపీఎం జిల్లా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులపై దాడులను అరికట్టాలని, ఏదయితే అప్పటి పాద యాత్రలో జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చినట్టుగా సీపీఎస్ ను వెంటనే రద్దు చేయాలని, అలాగే పెన్షనర్లకు, ఉద్యోగులకు సకాలంలోనే జీతాలు అందించాలని డిమాండ్ చేశారు. ఇక టీచర్లు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యోగులు ప్రచారంలో పాల్గొంటే చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించటం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. మరి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాల్లో గ్రామ, సచివాలయ వలంటీర్లు ఎందుకు పాల్గొంటున్నారో చెప్పాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు, రాజకీయ పెత్తనం వంటి విధానాలు తక్షణం ఆవకపోతే రానున్న కాలంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మోపాడ మధు, సీపీఎం మండల కార్యదర్శి మద్దిల రమణ, సీపీఐ నాయకులు షేక్ స్వామి, వాడపల్లి గోపి, సిపిఎం నాయకులు చెలికాని ముత్యాలు, ఎర్రా ప్రగడ భాస్కరరావు, శంకర్, పి.భాస్కరరావు తదితరులు పాల్గొ న్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను ఖండిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

హామీల అమల్లో వైసీపీ ఘోర విఫలం : సీపీఐ

విశాలాంధ్ర-రామభద్రపురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టు కోవడం లో ఘోరంగా విఫలమైందని జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి అలమండ ఆనందరావు ఆరోపించారు. శుక్రవారం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద జాతీయ రహదారిపై వామపక్షాల ఆధ్వర్యంలో ప్రజాసమస్యలపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ ఉద్యోగస్తులకు సకాలంలో జీతాలు చెల్లించలేని ప్రభుత్వం ప్రజలు సమస్యలను ఏమి పరిష్కరిస్తుందని అన్నారు. అధికారంలోకి రాకముందు జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఎన్నో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చారు. వచ్చిన తర్వాత మాట తప్పను మడమ తిప్పనని ప్రజలకు వాగ్దానం ఇచ్చాడు. అందులో ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలలో సీపీఎస్ రద్దు చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. సిఐటియు నాయకులు బలస శ్రీనివాసరావు మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ చార్జీలు, కరెంట్ బిల్లు చార్జీలు, నిత్యవసర వస్తువులు ధరలు, మద్యం చార్జీలు, ఇసుక ధరలు, సిమెంటు ఇనుము, ధరలు విపరీతంగా పెంచి ప్రజల జేబులను కొల్లగొట్టి కొంతమంది రెడ్డిలకు ధారబోస్తున్నారన్నారు. అలాగే వామపక్షాలు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రజలకు అండగా నిలబడి పోరాటాలు చేస్తూనే ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రవ్వ ధర్మారావు, విజయ్, భవాని తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయులపై జగన్ ప్రభుత్వం నిర్బంధాలను ఆపాలి : వామపక్షాల డిమాండ్

విశాలాంధ్ర-విజయ నగరంటౌన్: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు ఉపాధ్యాయులపై నిర్బంధ చర్యలు ఆపాలని కోరుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు చేస్తున్న పోరాటాన్ని బలపరుస్తూ సిపిఐ ,సిపిఎం పార్టీలు ఆధ్వర్యంలో, శుక్రవారం కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకరరావు, మాట్లాడుతూ నేడు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల పై జగన్ ప్రభుత్వ నిర్బంధాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. అలాగే అధికారం లోకి వచ్చిన వారం రోజులలో సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పి 4 ఏళ్లు అవుతున్నా నేటికీ అమలు చేయడంలేదన్నారు ఆలాగే డి ఏ బకాయిలు చెల్లించాలని ఫేస్యాప్ పేరుతో వేధింపులు ఆపాలని, మూసి వేసిన స్కూల్ తెరిపించాలని, బై జ్యూస్ తో ఒప్పందం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీతాలు కూడా ఒకటో తారీకుకు ఇవ్వకుండా వేధిస్తున్న వైనాన్ని తీవ్రంగా కండిస్తున్నామని, ప్రభుత్వం తక్షణమే ఉద్యోగ ఉపాధ్యాయులపై నిర్బంధం ఆపకపోతే పోరాటంలో సిపిఐ, సిపిఎం అండగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎస్ రంగరాజు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్ నాగభూషణం, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి. రమణమ్మ గారు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రవికుమార్, సీపీఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు బి.రమణ, సిపిఐ నాయకులు సునీల్ పీఎం నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల అలసత్వంపై ఎంఈఓ ఆగ్రహం

విశాలాంధ్ర-తెర్లాం: మండలం లో శుక్రవారం అంట్లవార ఎంపీపీ స్కూల్ ను మండల విద్యాశాఖ అధికారి జె. త్రినాథ రావు తనిఖీ చేసి ఉపాధ్యాయుల అలసత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు లెసన్ ప్లాన్, డైరీలు పూర్తిస్థాయిలో వ్రాయకపోవడం, మరుగుదొడ్లకు రన్నింగ్ వాటర్ సదుపాయం కల్పించుకోవడం, పిల్లల రీడింగ్, రైటింగ్ స్కిల్స్ తక్కువగా ఉన్నందున, ముఖ్యంగా జగనన్న గోరుముద్దులో ఆకుకూర పప్పులో సరిపడినంత వినియోగించకపోవడం మొదలగు అంశాలపై పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు అలసత్వం ప్రదర్శించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు అని విలేకర్ తో తెలిపారు.

అక్రమ మద్యం బాటిళ్లు స్వాధీనం

విశాలాంధ్ర-గంట్యాడ : గంట్యాడ మండలం కొత్త వెలగాడ గ్రామంలో అక్రమంగా మద్యం నిల్వ ఉంచినట్లు వచ్చిన సమాచారం మేరకు గంట్యాడ ఎస్సై కిరణ్ కుమార్ నాయుడు ఆకస్మిక దాడి చేసి ఎవర్న అప్పలనాయుడు వద్దనుండి 19 నిక్కర్ బాట్లను పట్టుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

13న ప్రత్యేక సాధారణ సెలవు

విశాలాంధ్ర-పార్వతీపురం: శాసన మండలి ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఈనెల 13న ప్రత్యేక సాధారణ సెలవు ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ పట్నం ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల పోలింగ్ సందర్భముగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ, వారి ఓటుహక్కు వినియోగించుకొనుటకుగాను మార్చి13 న ప్రత్యేక సాధారణ శెలవు ప్రకటించడమైనదని ఆయన తెలిపారు.

పాత పెన్షన్లను అమలుచేయాలి

వామపక్షాల డిమాండ్

విశా లాంధ్ర-సాలూరు టౌన్: రాష్ట్రంలో ఉద్యోగుల సిపిఎస్ ను రద్దుచేసి పాత పింఛన్లను అమలు చేయాలని, అలాగే కాంట్రాక్టు ఉద్యోగులందరిని పర్మినెంట్ చేయాలని సిపిఐ ఏరియా కార్యదర్శి సిద్దాబత్తుల రామచంద్రరావు,డిమాండ్ చేశారు. శుక్రవారం పాత పెన్షన్ కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులేషన్ పై సాలూరు బోసుబొమ్మ వద్ద సిపిఐ , సిపిఎం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరంసిపిఐ జిల్లా నాయకులు ఎస్ రామచంద్రరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు కే సుబ్బరామమ్మ, మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఒక వారంలో సిపిఎస్ రద్దు చేస్తామని అన్నారు. జగన్ ప్రభుత్వం నేటికీ అమలు చేయలేదని హామీలు అమలు చేయగా పోగా హక్కుల కోసం పోరాడుతున్న ఉద్యోగులపై వేధింపులకు దిగుతున్నారని వామపక్షాలు తీవ్రంగా ప్రభుత్వ వైఖరిని ఖండిస్తున్నామని తెలిపారు. అలాగే అలాగే రాష్ట్రంలో ఉద్యోగులకు 16 వేల కోట్లువివిధ రకాల బకాయిలు ప్రభుత్వం చెల్లించాలి.చివరి వరకు వారు దోచుకున్న సొమ్మును కూడా ప్రభుత్వం వాడుకుంటుందని విమర్శించారు. రాకపోగా ఒకటో తేదీకి జీతాలు రాకపోగా నెలలో ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తున్న హామీ అమలుచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమాలలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నాయుడు, పట్టణ నాయకులు టి. వెంకట్రావు, ఇందు, శంకర్రావు,రామకృష్ణ, మాధవ, విశ్లేశ్వర్రావు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పండు పాల్గొన్నారు.

వేసవి తీవ్రతను ఎదుర్కొనుటకు చర్యలు : కలెక్టర్ల సమావేశంలో జవహర్‌రెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం: ఈఏడాది వేసవి తీవ్రంగా ఉంటుందని ఐఎండీ ఆదేశాలు జారీచేసినదృష్ట్యా ముందు జాగత్తలపై ప్రజలను అప్రమత్తంచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్. జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, ఇతర పథకాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వేసవి తీవ్రతను ఎదుర్కొనుటకు వైద్య ఆరోగ్యశాఖ అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఒ.ఆర్.ఎస్., జింక్, పారాసెటమాల్ వంటి అన్ని అవసరమైన మందులు ఆశా వర్కర్ స్థాయి నుండి సిద్ధంగా ఉంచాలని తెలిపారు. వృద్ధులు, నవజాత శిశువులు మరియు గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, సాధ్యమైనంతవరకు మండే ఎండలో పని చేయకూడదని ప్రజలకు అవగాహన కల్పించాలని, అత్యవసరమైతే తప్ప ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రయాణాలు చేయకూడదని తెలిపారు. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. పనులను పనులను 11గంటలకు ముగించి మధ్యాహ్నం 3 గంటల తర్వాత మరల ప్రారంభించేలా రీషెడ్యూల్ చేయాలన్నారు. పని ప్రదేశాలు మరియు ప్రముఖ ప్రదేశాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఫ్యామిలీ డాక్టరు పథకంలో కోవిడ్ తదనంతరం యిబ్బందులు ఎదుర్కొంటున్న వారిని గుర్తించి వారికి అవసరమైన వైద్య సేవలు అందించాలన్నారు. నాడు-నేడు పనులు, మహిళలు, బాలికలలో పోషకాహారలోపం, మధ్యాహ్న బోజనపథకం, ఫోరిక్ యాసిడ్ టాబ్లెట్స్ పంపిణీ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఇంటర్మీడియెట్ పరీక్షల నిర్వహణకు విద్యుత్, పోలీసు తదితరశాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టరు అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ నిర్మాణ పనులకు సంబంధించిన బిల్లులను వెంటనే పంపించాలని తెలిపారు. సచివాలయ సిబ్బంది అయిన ఇంజనీరింగు అసిస్టెంట్స్, మహిళాపోలీసు, వెల్ఫేర్, ఎడ్యుకేషను అసిస్టెంట్స్ వారి లక్ష్యాల మేరకు పాఠశాలలను సందర్శించి వివరాలను సంబంధిత యాప్ నందు నమోదు చేయాలని తెలిపారు. ఐరన్ ఫోలిక్ యాసిడ్ ట్యాబ్లెట్స్ పంపిణీ చేసి వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. ఎస్.సి.డి./ సి.డి. సర్వే నిర్వహించాలన్నారు. ఇరిగేషనుకు సంబంధించి 50 ఎకరాలకు నీరందించే మైక్రో ఇరిగేషను ప్రోజెక్టులకు రూపకల్పన చేయాలన్నారు. వేసవిలో నీటి ఎద్దడిని ఎదుర్కొనుటకు అవసమైన ప్రణాళిక సిద్ధంచేయాలని, మంచినీటి సరఫరా పథకాలను తనిఖీచేసి చర్యలు తీసుకోవాలని గ్రామీణ నీటి సరఫరా అధికారులను ఆదేశించారు.ఈకార్యక్రమంలో సంయుక్త కలెక్టరు ఒ.ఆనంద్, ఐ.టి.డి.ఎ. ప్రోజెక్టు అధికారి సి. విష్ణుచరణ్, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి బి.జగన్నాథ రావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.జి.కృష్ణాజి, జిల్లా ప్రణాళిక అధికారి పి. వీర్రాజు, జిల్లా విద్యా శాఖ అధికారి డా.ఎస్.డి.వి రమణ తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశానికి కార్యకర్తలంతా హాజరుకావాలి : ఏపీటీఎఫ్

విశాలాంధ్ర-బెలగాం: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపిటిఎఫ్) రాష్ట్ర సబ్ కమిటీ ఫెడరేషన్ నిబంధనలకి ప్రతిపాదించిన కొన్ని సవరణలను చర్చించడానికి పార్వతీపురం మన్యం జిల్లా శాఖ ఈనెల 12వ తేదీ ఆదివారం బెలగాం చర్చివీధిలో గల వేదాంత కళాశాలలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి కార్యకర్తలందరూ హాజరు కావాలని ఆ శాఖ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ తెలిపారు. జిల్లా అధ్యక్షులు దుర్గారావు అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భానుమూర్తి, కార్యదర్శి సరస్వతి హాజరై భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను వివరిస్తారన్నారు.

వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

ఏపి టిడ్కో ఛైర్మన్ జమ్మాన

పార్వతీపురం టౌన్/బెలగాం : ఏపి టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ తన పర్యటనలో భాగంగా వైసిపి ఉత్తరాంధ్ర జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ పార్వతీపురంలోని ప్రముఖ వైద్యులు డా యాళ్ళ వివేక్, వై. పద్మజ, నాని, కామేశ్వరి, రాకేష్ వర్మ, శ్రావణ్ కుమార్, సంకా ప్రతాప్ ఎల్ఐసి డెవలప్మెంట్ అధికారి బి.ఎన్.బి రావు తదితరులను కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తమ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శాసనమండలి ఎన్నికలలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అమలు చేయబడిన అనేక సంక్షేమ పథకాలు ముఖ్యంగా విద్య మీద ప్రభుత్వం చేస్తున్న కృషిని, సామాజిక అభివృద్ధి కొరకు ప్రభుత్వం నుండి అందిస్తున్న తోడ్పాటును ప్రచార కార్యక్ర మాలలో వారికి సవివరంగా వివరిస్తూ విద్యావంతులు ఉత్తరాంధ్ర జిల్లాల ఎమ్మెల్సీగా సీతంరాజు సుధాకర్‌ని రాబోయే ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, ప్రాధాన్యతకింద క్రమం ఓటు 1 గా సీతం రాజు సుధాకర్ పేరు ఎదురుగా వేసి, గ్రాడ్యుయేట్ ఓటర్లు అందరికి కూడా అవగాహన కల్పించి అత్యధిక మెజారిటీతో విజయం సాధించేలా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు బోను రామినాయుడు, చుక్క లక్ష్మునాయుడు, పకీరునాయుడు, వెంకటరమణ, ప్రసాద రావు, శ్రీనివాసరావు, బడే సింహాచలం నాయుడు, తాత బాబు, ఇతర విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ గెలుపుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

వీడియో కాన్ఫరెన్స్ లో చంద్రబాబు

విశాలాంధ్ర-పార్వతీపురం: పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపుపై దృష్టి సారించాలని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పిలుపు నిచ్చారు. శుక్రవారం 175 నియోజకవర్గాల నాయకులు, యువత, డాక్టర్లు, లాయర్లు, నిరుద్యోగులు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని కనెక్ట్ సి బి ఎన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈనెల 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నియోజకవర్గాల్లో ఉండే సమస్యలు,రాజకీయాల పరిస్థితులు ఆరా తీశారు. చేపట్టవలసిన కార్యక్రమాల గూర్చి వివరిం చారు. పార్టీ బలోపేతం తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో నియోజక ఇంచార్జి బొబ్బిలి చిరంజీవులు, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, మాజీ మున్సిపల్ చైర్మన్ ద్వారపురెడ్డి శ్రీదేవి, టిడిపిపట్టణ పార్టీ అధ్యక్షులు గుంట్రెడ్డి రవికుమార్, మండల పార్టీ అధ్యక్షుడు దొగ్గ మోహన్, సీతానగరం, బలిజిపేట మండల పార్టీ అధ్యక్షులు కొల్లి తిరుపతిరావు, పెంకి వేణుగోపాల్, టీడీపి నాయకులు గర్భాపు ఉదయభాను, తాతపూడి వెంకటరమణ, బడే గౌరునాయుడు, బోను దేవీచంద్ర మౌళి, నారాయణరావు, కెంగువ సుధీర్, బంకపల్లి రవికుమార్, కోలా వెంకటరావు, సిరిపురపు భాస్కరరావు, తాన్న ప్రసాద్, గొంగాడ రాముమూర్తి, చందక దేశాలు, మరిశర్ల కార్తీక్ నాయుడు, శంబంగి తిరుపతిరావు, బేత లక్ష్మణరావు, మరియదాస్, జాగాన రవిశంకర్ తదితరుల పాల్గొన్నారు.

పిడిఎఫ్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రమాప్రభను గెలిపించండి...

ఏఐటియుసి, బికెఎంయు, డిహెచ్‌పిఎస్

విశాలాంధ్ర-బెలగాం: ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా సమస్యల పరిష్కారంకై పోరాడే పట్టభద్రుల నియోజక వర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి కె.రమాప్రభని గెలిపించాలని ఎఐటియుసి జిల్లా కార్యదర్శి, టి. జీవన్, బికెఎంయు జిల్లా కార్యదర్శి గరుగుబిల్లి సూరయ్య, డిహెచ్ పిఎస్ జిల్లా నాయకులు మందంగి సింహచలం, సీనియర్ నాయకులు సత్య ప్రసాద్ కోరారు, పార్వతీపురం పట్టణంలో కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ 250కు పైగా ప్రజా సంఘాల మద్దతుతో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీచేస్తున్న డాక్టర్ కోరెడ్ల రమాప్రభను మార్చి 13వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరుస నెంబర్ 11కు ఎదురుగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా కోరుతున్నామన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం పిడిఎఫ్ అభ్యర్థిని గెలిపించవలసిన అవ సరం ఎంతైనా ఉందని, ఎంతోమంది త్యాగాలతో కట్టుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటుపరం చేయకున్నా, ఉక్కు రక్షణ కోసం, బిఎస్ఎన్ఎల్, రైల్వే, ఎయిర్ పోర్టులు, బ్యాంకులు ప్రైవేటుపరంకు వ్యతిరేకంగా పోరాడే వ్యక్తి రమాప్రభ అని, ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక, కర్షకుల సమస్యల పైన ప్రతిరోజు పోరాడుతున్న రమాప్రభని గెలిపించాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నామన్నారు.

టీటీడీ పనులు మే మాసాంతానికి పూర్తి

డిప్యూటీ ఈవో గుణభూషణ్ రెడ్డి



విశాలాంధ్ర-సీతంపేట: తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోరూ 4.5 కోట్లు రూపాయలతో నిర్మిస్తున్నటు వంటి తిరుమల తిరుపతి దేవస్థానం మరియు కళ్యాణ మండపం, అర్చక క్వార్టర్స్, మాడవీధుల పనులు మే నెల మాశాంతమునకు పూర్తి చేయడం జరుగుతుందని టిటిడి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గుణ భూషణ్ రెడ్డి తెలిపారు. ఏప్రిల్ 17వ తేదీన ధ్వజస్తంభం పూజా కార్యక్రమం నిర్వహించబడుతుందని మే నెలలో దేవస్థానంలో సంప్రోక్షణ పూజలు చేయడం జరుగుతుందని తెలిపారు, దేవాలయం ఆవరణలో మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించుటకు ప్రతిపాదనలు టీటీడీకి పంపిమని తెలియజేశారు.ఎఇఇ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సీతంపేటలో విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర-సీతంపేట: గ్రామంలో33/11కెవి విద్యుత్ మరమ్మత్తులు చేపట్టే నేపథ్యంలో ఉదయం 9 గంటల నుండి 2 గంటల వరకు విద్యుత్ నిలుపుదల చేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఎడిఈ తిరుమలరెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ప్రజలంతా గమనించి అత్యవసర విద్యుత్ పనులను ఉన్న వారు ఉదయం9 గంటలు లోపు పూర్తి చేసుకోవాలని సూచించారు.

వైసీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి : మేయర్ విజయలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: పట్టభద్రులు జరుగుతున్న సంక్షేమాన్ని, అభివృద్ధిని చూసి ఓటు వేయాలని నగర మేయర్ వెంపడాపూ విజయలక్ష్మి, నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సీతం రాజు సుధాకర్ కు మద్దతుగా కోనేసి వీధి, వైయస్సార్ నగర్, వీటి అగ్రహారం ప్రాంతాలలో పట్టభద్రులను కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా రంగంలో సమూల మార్పులు తీసుకువచ్చి అమ్మ ఒడి, విద్యా దీవెన, విదేశీ విద్యా రుణం పేరిట ఎంతోమంది విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తును అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చూసి ఆయన బలపరిచిన అభ్యర్థి సీతం రాజు సుధాకర్ ని గెలిపించాలని పిలుపునిచ్చారు. అలాగే విజయనగరం నియోజకవర్గంలో 30 ఏళ్లలో ఎన్నడు జరగని అభివృద్ధిని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మూడేళ్లలో చేసి చూపించారని అన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన చూసి సీతం రాజుకు ఓటెయ్యాలని అన్నారు. సీతం రాజు విజయానికి పట్టభద్రులతోపాటు, పార్టీ శ్రేణులు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కార్పొరేటర్ తాళ్లపూడి సంతోషిని, మహిళా విభాగం నేతలు వంతరాం అనూష, తాటితూరి ఉషారాణి లతోపాటు ఆయా డివిజన్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయనగరంటౌన్ : ఈనెల 13న జరిగే ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సీతంరాజు సుధాకర్ కు. మొదటి ప్రాధాన్యత ఓటువేసి అఖండ విజయం చేకూర్చాలని నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు జి ఈశ్వర్ కౌశిక్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ సిటిజన్ విభాగం నాయకులు జోనల్ ఇన్చార్జ్ కే. వి.వి. కృష్ణారావు, ఐదవ డివిజన్ కార్పొరేటర్ గాదం మురళీలు పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం విజ్జి స్టేడియం పరిసర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని పట్ట భద్రుల ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతం రాజు సుధాకర్ ను గెలిపించాల్సిన ఆవశ్యకత, వైసిపి అందిస్తున్న సంక్షేమ పథకాలను వారికి వివరించారు. ప్రచారంలో కేపీపీ రాజు (శివ), చింతలపాటి వర్మ రాజు, కర్రీ ఉషారాణి, చిట్టి రాజు, నైదాన రామకృష్ణ, కొండ్రు శ్రీనివాసరావు, ఆబోతుల శ్యామ్, ఆకుల సురేష్, జామి నారాయణరావు తదితరులు ఉన్నారు.

చీపురుపల్లి : పట్టభద్రుల శాసన మండలి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైసీపీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనువాసనాయుడు చీపురుపల్లి మండలం లో దేవరాపొదిలాం, నిమ్మళవలస, పికె పాలవలస, పెదనడిపల్లి, ములగాం, ఇటకర్లపల్లి, పేరిపి, కరకాం గ్రామాలలో పట్టభద్రుల శాసన మండలి ఎమ్మెల్సీ అభ్యర్థి గా సీతంరాజు సుధాకర్ తరుపున ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, దాన్నానజనార్ధన కరిమజ్జిశ్రీనివాసరావు అనంతం, వలిరెడ్డి శ్రీను వాసు నాయుడు లు సుధాకర్ కి మొదట ప్రాధాన్యత ఓటు ను వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. మన మండలం నుంచి సీతం రాజు సుధాకర్ ని మంచి మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్సార్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం, మండల వైస్సార్ పార్టీ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, ఎఎంసీ చైర్మన్ దాన్నానజనార్దన్, కరిమజ్జి శ్రీను,వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సుధాకర్‌ను గెలిపించాలంటూ న్యాయవాదులకు అభ్యర్థించిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పాలనను చూసి దీవెనలు అందించే విధంగా ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలో వైసీపీ బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్ ను గెలిపించాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి న్యాయవాదులకు అభ్యర్థించారు. ఈ మేరకు శుక్రవారం విజయనగరం న్యాయవాదుల సంఘ భవనంలో బండారు సంజీవరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైసిపి బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్ కు మద్దతుగా పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, శాసన మండలి సభ్యులు డాక్టర్ సురేష్ బాబు, సీనియర్ న్యాయవాది కోలగట్ల తమన్న శెట్టి లు న్యాయవాదులు తో సమావేశమై సీతమ్మ రాజు సుధాకర్ ను గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా న్యాయవాదులకు ఓటును అభ్యర్థించడానికి విచ్చేసినట్లు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి వెల్లడించారు. న్యాయవాదులకు, తమకు ఎన్నో ఏళ్ల నాటి సత్సంబంధాలు ఉన్నాయని గుర్తు చేశారు. న్యాయవాదుల అభ్యర్థన మేరకు కోర్టు భవన నిర్మాణానికి నిధులు మంజూరుకు ప్రయత్ని స్తున్నట్లు తెలిపారు. పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ గాంధీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం స్థాపన దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అడుగులు వేసి సఫలీకృతులయ్యారని అన్నారు. అన్ని వర్గాలను ఆదుకుని సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టిన ఘనత ఆయన దేనని అన్నారు. ఆయన చేస్తున్న కృషికి మద్దతుగా సీతంరాజు సుధాకర్ ను గెలిపించాలని కోరారు. పట్టభద్రుల శాసన మండలి అభ్యర్థి సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రజా పాలనను ఆదర్శవంతంగా చేస్తున్న సమయంలో ప్రతిపక్షం, పచ్చ మీడియా లేనిపోని అవాంతరాలు సృష్టించి ఆరోపణలు చేయడం శోచనీయమని అన్నారు. ఈ మధ్య జరిగిన గ్లోబల్ సమ్మిట్ విజయవంతం కావడంతో ఓర్వలేక లేనిపోని విమర్శలు గుప్పిస్తున్నారని ఆరోపించారు. తనను శాసనమండలికి పంపించినట్లయితే ఉత్తరాంధ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పారు. ఈ సమావేశంలో న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి : ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి

భోగాపురం : ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపునకు అందరు కృషి చేయాలని వైసిపి మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి కోరారు. శాసనమండలి ఎన్నికల ప్రచారంలో భాగంగా నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఆదేశాలు మేరకు భోగాపురం మండలంలోని బైరెడ్డిపాలెం గ్రామంలో ఎంపీపీ సలహాదారు, వైస్సార్సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి బైరెడ్డిపాలెం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది వద్దకు వెళ్లి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి, ఉన్నత విద్యావంతుడు, సీతంరాజు సుధాకర్ కు మొదటి ప్రాధాన్యత ఓటుని వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల జేసీయస్ కన్వీనర్ బైరెడ్డి యర్రప్పలనారాయణ రెడ్డి , సర్పంచ్ బైరెడ్డి రాజు, భోగాపురం సచివాలయ కన్వీనర్ గోపి, నాయకులు బైరెడ్డి లక్ష్మణ్ రెడ్డి, కొండపు కొత్తయ్య రెడ్డి , సీహెచ్. రాము గారు, బోయి అన్నమయ్య , బోయి రమణ,తదితరులు పాల్గొన్నారు.

వైకెఎం కాలనీలో ఎమ్మెల్యే జోగారావు ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్/బెలగాం : ఈనెల 13వ తేదీ సోమవారం జరగనున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బ్యాలెట్ పేపర్ పై గల సీరియల్ నెంబర్ 3 కి ఎదురుగా గల వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ పేరుకు ఎదురుగా ప్రాధాన్యత ఓటు 1 అంకె వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని పార్వతీపురం పురపాలక సంఘం, 19వ వార్డులో గల వైకెఎం కాలనీలో గ్రాడ్యుయేట్ ఓటర్లను ఎమ్మెల్యే అలజంగి జోగారావు ప్రతీ ఒక్క ఓటర్ ఇంటికి వెళ్ళి సిఎం వైఎస్ జగన్ ప్రతిపాదించిన అభ్యర్థిని తప్పక గెలిపించు కొవాలని, ఉత్తరాంధ్ర జిల్లాల ఆకాంక్ష విశాఖను పరిపాలన రాజధానిగా సాధించుకుందామని అందుకు తప్పక మన పార్టీ అభ్యర్థిని గెలిపించు కావాలని పేరు పేరునా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఇందుపూరు గున్నేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, జెసిఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, ఎఎంసి వైస్ చైర్మన్ వానపల్లి శంకర్రావు, కౌన్సిలర్లు తెలుగు బొదయ్య, ఆర్. చిన్నంనాయుడు, పి. జయంతి, స్టేట్ డైరెక్టర్లు జె. శ్రీదేవి, చెవిటి వెంకటరమణ, కో ఆప్షన్ సభ్యులు మేరువ వెంకట్రావు, ఎఎంసి డైరెక్టర్ జి. గాయత్రి, నాయకులు ఆర్వీ ఎస్ కుమార్, కె. వేణుకుమరీ, తాడ్డి శంకర్రావు, ఎస్. శ్రీనివాసరావు, ఆకుల శ్రీనివాసరావు, వి. నేతాజీ, జి. ప్రభావతి, జి. భాగ్యవతి, బి. సురేష్, బి. వాసుదేవరావు, రెడ్డి పీరయ్య, ఈశ్వరరావు, పిఓసిలు, గృహ సారథులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సుధాకర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బలపరిచిన వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులను కలిసి ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ కు మద్దతుగా పట్టణంలోని పలు వార్డుల్లో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ వెనుకబడిన ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధి త్వరలో ఏర్పాటు కానున్న విశాఖపట్నం పరిపాలన రాజధానితో సాధ్యం కానుందన్నారు. ఉత్తరాంధ్ర వాణిని శాసనమండలిలో వినిపించే అవకాశం సుధాకర్ కు కల్పించాలని కోరారు. ఎమ్మెల్సీ వెంట ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు, జెడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ సుధారాజు, నాయకులు వాకాడ రమణ, మజ్జి గంగరాజు, పొట్నూరు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎవరి మెప్పు కోసం ఈ తప్పు?

ఎస్టిమేషన్ లేనిచోట పైపు కల్వర్టు దేనికి
అధికార పార్టీ కనుసన్నల్లో ఆర్ అండ్ బి అధికారులు
ఆందోళన వ్యక్తం చేస్తున్న రావెలచెరువు ఆయకట్టుదారులు

విశాలాంధ్ర-వేపాడ: పిల్లి కళ్లుమూసుకుంటే ఎలుక చలంతకం చేసిందన్న చందంగా ఉంది రోడ్లు భవనాల శాఖ అధికారుల తీరు. ప్రభుత్వ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులు అందరికీ ఉపయోగపడేలా చూడాల్సిన అధికారులే కొంతమంది అధికార పార్టీ నాయకుల మెప్పు కోసం తప్పు చేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అయినప్పటికీ అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేకపోవడం విచారకరం. వివరాల్లోకి వెళ్తే మండలంలోని సోంపురం ఆనందపురం ప్రధాన రహదారి విస్తరణ కోసం ప్రభుత్వం రూ.39 కోట్లు మంజూరు చేయగా పనులు శరవేగంగా జరుగుతున్న సంగతి అందరికీ తెలిసిందే. అయితే సంబంధిత కాంట్రాక్టర్ ఈ రోడ్డు నిర్మాణంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోప ణలు సర్వత్రా వినిపిస్తు న్నాయి. ముఖ్యంగా మండలంలోని అరిగి పాలెం గ్రామ సమీపంలో గల రావెల చెరువుకు రెవెన్యూ, ఆర్ అండ్ బి అధికారుల రికార్డుల ప్రకారం పూర్వం నుంచి ఆయకట్టు భూములకు సాగునీరు అందించేందుకు ఒకే ఒక పైపు కల్వర్టు ఉంది. కానీ ఆర్ అండ్ బి అధికారుల చేతివాటం పుణ్యమా అని ఎస్టిమేషన్‌లో అక్కడ రెండో పైపు కల్వర్టు లేకపోయినా సంబంధిత కాంట్రాక్టర్ స్థానిక అధికార వైసీపీ నేత సిఫారసు మేరకు నియోజకవర్గంనకు చెందిన ఉత్తరాంధ్ర ప్రజా ప్రతినిధి ఒత్తిడి కార ణంగా కొత్తగా పైపు కల్వర్టు నిర్మించడం పట్ల ఆయకట్టు రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఇదిలా ఉండగా ఇదే రోడ్డులో నీలకంఠరాజపురం, పెదగుడి పాల, వేపాడ రెవెన్యూ పరిధిలో గల తాడాన వారి చెరువుకు సంబం ధించి మూడు మదుములు, జగ్గరాజు చెరువునకు సంబంధించి రెండు మదుములు, బక్కునాయుడు చెరువుకు సంబంధించి రెండు మదుములు పూర్వం నుంచి వాడుకలో ఉన్నప్పటికీ రాష్ట్ర స్థాయి అధికారులు వేసిన ఎస్టిమేషన్‌లో లేవని చెప్పి వాటిని విస్మరించడం హాస్యాస్పదంగా ఉంది. అవసరం ఉన్న చోట ఏదో సాకు చూపి పక్కన పెట్టిన ఆర్ అండ్ బి అధికారులు అవసరం లేని చోట కొత్తగా పైపు కల్వర్టు నిర్మించడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతోంది. అలాగే ఇదే రోడ్డులో ఒక అలువ, రెండు గెడ్డ వాగులను కూడా పూడ్చి వేసిన ఘనత కూడా వీరికి దక్కుతుందనడంలో సందేహం లేదు. అరిగి పాలెం సమీపంలో ఎస్టిమేషన్లో లేని పైపు కల్వర్టును ఎందుకు నిర్మి ంచాల్సి వచ్చిందని ఆర్ అండ్ బి జేఈ వెంకట రమణను ఈ కల్వర్టు విషయమై వివరణ కోరగా ఈ పైపు కల్వర్టు ఎస్టిమేషన్‌లో లేకపో వడం వాస్తవమేనన్నారు. స్థానిక వైసిపి నేత ఆర్ అండ్ బి ఈఈతో మాట్లాడగా ఆయన కోరిక మేరకు నియమించడం జరిగిందన్నారు.

ఉపాధి కూలీలకు వడదెబ్బపై అవగాహన అవసరం

హెల్త్ ఎడ్యుకేటర్ అనిల్ ప్రేమ్ కుమార్

విశాలాంధ్ర-జామి: ఉపాధి హామీ కూలీలు ప్రస్తుతం మండే ఎండల్లో పనులు చేస్తున్నారని, ఈ సమయంలో వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని జామి పిహెచ్సి హెల్త్ ఎడ్యుకేటర్ అనిల్ ప్రేమ్ కుమార్ అన్నారు. మండలంలోని జెడి వలస గ్రామ శివారులో ఉన్న చెరువులో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు ఆయన వడదెబ్బ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడదెబ్బ అనేది ప్రమాదకరమన్నారు. కానీ తగిన జాగ్రత్తలు పాటిస్తే వడదెబ్బ మన దరికి చేరదన్నారు. వడదెబ్బ లక్షణాలను వివరించారు. చెమట పట్టక పోవడం, మగత లేదా మత్తుగా ఉండడం ,వణుకు పుట్టడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, ఫిట్స్ అపస్మారక స్థితికి చేరడం ఇటువంటి లక్షణాలు వడదెబ్బకు సూచనలు అన్నారు. వీటిని నివారణ నిమిత్తం ప్రతి ఒక్కరూ తలపై టోపీ లేదా రుమాలు వంటిది వినియోగించా లన్నారు. ఎండలో ఎక్కువ సమయం ఉండకుండా గొడుగు వినియోగిం చుకోవాలన్నారు. రోజుకు ఐదు లీటర్ల నీరు తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం చిన్నమ్మి, ఆరోగ్య సహాయకులు సన్యాసినాయుడు, సత్య ప్రసాద్, ఇతర సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ జి. లక్ష్మి పాల్గొన్నారు.

14న డీ వార్మింగ్ డే నిర్వహణ

విశాలాంధ్ర-పార్వతీపురం/ బెలగాం: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఈనెల 14న విద్యార్థులందరికీ అల్బెండజోల్ మాత్రల పంపిణీకి ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ వైద్య, విద్యాశాఖాధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరు కార్యాలయ వీడియోకాన్ఫరెన్స్ హాలునందు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పోస్టర్లను జిల్లా కలెక్టరు విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని విద్యా సంస్థలకు మందుల పంపిణీకి ఎంపీడీఓలు నోడల్ అధికారులుగా ఉంటారని, 10వ తేదీ నాటికి అన్ని విద్యా సంస్థలకు అల్బెండజోల్ మాత్రల సరఫరా పూర్తిచేసి, నివేదిక అందచేయాలన్నారు. జిల్లాలోగల విద్యాసంస్థల అధికారులు, ప్రధానోపాధ్యాయులు, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, పాలిటెక్నిక్ కళాశాలలు, మొదటి సంవత్సరం డిగ్రీ కళాశాలలు మండల అభివృద్ధి కార్యాలయాల నుండి ట్యాబ్లెట్లను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐ.టి.డి.ఎ. ప్రోజెక్టు అధికారి సి. విష్ణుచరణ్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి బి.జగన్నాథ రావు, జిల్లా విద్యా శాఖ అధికారి డా.ఎస్.డి.వి రమణ, డి ఐ ఓ డాక్టరు జగన్ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే కి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఘన నివాళి

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: శుక్రవారం స్థానిక కలెక్టరేట్ జంక్షన్ వద్ద ఉన్న సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు గదుల వెంకటరావు మాట్లాడుతూ సమాజం కోసం సామాజిక ఉద్యమం నడిపిన మహా పోరాట యోధురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సమాజంలో ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పరితపించిన ఉద్యమకారుని సావిత్రిబాయి పూలే అన్నారు. అస్పృశ్యత, అవిద్య, అంటరానితనం, నిర్మూలన కోసం తన జీవితాంతం పోరాటం చేసిన వీర వనిత అని అన్నారు. సమాజ నిర్మాణం కోసం ఎన్నో అవమానాలను, అవహేళనలను ఎదుర్కొని పోరాటం పటిమ కలిగిన యోధురాలని అన్నారు. ఆ మహనీయురాలా త్యాగ ఫలితం మరువ లేనిదన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముదిలి నాగభూషణం, వర్కింగ్ ప్రెసిడెంట్ చోడి ఆదినారాయణ, కార్యదర్శి పందిరి లక్ష్మారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, గువ్వల రవి, దువ్వు వేణు తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతుకు 48వేల బీమా సొమ్ము అందజేత

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని జాకేరు గ్రామంలో పాడి రైతు వారధి అప్పన్న గేదె గత కొంతకాలం ముందు అనారోగ్యంతో మృతి చెందింది. ఈ సందర్భంగా శుక్రవారం విశాఖ డైరీ సూపర్వైజర్ చేతుల మీదుగా పాడి రైతు అప్పన్న కుటుంబ సభ్యులకు విశాఖ డైరీ నుండి మంజూరైన బీమా సొమ్ము రూ. 48 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్రి నరసింహమూర్తి, పాల పి.ఎస్ కోలా వీరన్న దొర తదితరులు ఉన్నారు.

జెడ్పీహెచ్ స్కూల్ ఎంఈఓ పరిశీలన

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో తెర్లాం జెడ్పీహెచ్ స్కూల్ ను శుక్రవారం ఎంఈఓ జె.త్రినాధరావు పరిశీలించారు. స్కూల్లో జరిగిన అసెంబ్లీని పరిశీలించి, ఎస్ ఎస్సీ ప్రీ ఫైనల్ పరీక్షలు, 3వ తరగతి నుంచి 9 వ తరగతి వరకు జరిగిన ఎఫ్ ఏ-4 పరీక్షలు ను తనిఖీచేశారు. నాడు నేడు పనులు ను , మరుగుదొడ్లును, భోజన తయారీని, రికార్డ్స్ ను పరిశీలించారు. ...

శ్రీ క్షేత్రంలో సుదర్శన ఆళ్వార్ కు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువైయున్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాల యంలో సుదర్శన ఆళ్వార్ కు ప్రత్యేక పూజలు చేశారు .శుక్రవారం ఉదయం చిత్త నక్షత్రాన్ని పురస్కరించుకుని సుదర్శన ఆళ్వార్ కు అభిషేకము ,అర్చన ప్రత్యేక పూజలు చేశారు .అనంతరం దేవాలయం అర్చకులు చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు ,చామర్తి రమేష్ ఆచార్యులు సంయుక్తంగా వేదమంత్రాలు నడుమ ప్రపంచ శాంతిని కోరుతూ సుదర్శన హోమం గావించారు . ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ ఉమాదేవి దంపతులు పాల్గొన్నారు.

కుక్కలను చంపుతున్న వారిపై కేసులు నమోదు చేయాలి

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : మున్సిపల్ పరిధిలో గత వారం రోజులుగా కుక్కలను చంపుతున్న మున్సిపల్ ప్రైవేట్ గుండాలపై కేసులు నమోదు చేయాలని ఆంధ్రప్రదేశ్ జంతు సంక్షేమ రాష్ట్ర అధ్యక్షుడు జీవబందు లోగిశ రామకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం జంతు సంక్షేమ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ విజయనగరం మున్సిపాల్టి వారు ఎలక్షన్ కోడ్ ఉంటుండగా నోరులేని మూగ జీవాలు కుక్కలను చంపడానికి తమిళనాడు నుంచి వేటగాళ్ళను తీసుకురావడం బాధాకరమన్నారు. ఎన్నికల నోటి ఫికేషన్ అమలులో ఉండగా లక్షలు రూపాయల ప్రజా సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారన్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కేవిఆర్ సత్యనారాయణ,జిల్లా కార్యదర్శి చీడి రామకృష్ణ పాల్గొన్నారు.

మోటార్ సైకిళ్ళు ఢీకొని యువకునికి గాయాలు

విశాలాంధ్ర-బెలగాం: ఎదురెదురుగా రెండు బైక్‌లు ఢీకొన్నఘటనలో యువకునికి గాయాలైన సంఘటన శుక్రవారం జరిగింది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసుల వివరాలివి.. పార్వతీపురం మండలం బందలుప్పి గ్రామానికి చెందిన మెదపల సంతోష్ కుమార్ హైదరాబాద్ లోని ఒక ఫార్మా కంపెనీలో పని చేస్తున్నాడు. గ్రామదేవత పండుగకు ఐదు రోజుల క్రితం గ్రామానికి రాగాబైక పై పార్వతీపురం వస్తుండగా లచ్చిరాజుపేట బందలుప్పి గ్రామాల మధ్య ఏగిరెడ్డి చెరువు మలుపు వద్ద ఎదురెదురుగా మోటార్ సైకిళ్ళు ఢీకొన్నాయి. ఈసంఘటనలో సంతోష్ కుమార్ కు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

రిజర్వు పోలీసుల సమస్యల పరిష్కారానికే 'దర్బార్'

ఎస్పీ ఎం.దీపిక

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: జిల్లా ఆర్మ్డ్ రిజర్వు పోలీసులకు 15 రోజులపాటు జరిగిన పునశ్చరణ తరగతుల శుక్రవారం ముగిసాయి. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఎం.దీపిక ముఖ్య అతిధిగా హాజరై, ఆర్మ్డ్ రిజర్వు పోలీసుల సమస్యల పరిష్కారానికి "దర్బార్" నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ దీపిక మాట్లాడుతూ పోలీస్ విధులను నిర్వహించేటప్పుడు నిష్పక్షపాతంగా, అంకిత భావం, నిజాయితీతో వ్యవహరించి, ప్రజలకు మరింత చేరువ కావాలన్నారు. విధుల్లో మరింత నైపుణ్యాన్ని సాధించేందుకు ప్రతీ ఏడాది నిర్వహించే పునశ్చరణ తరగతులు (మొబిలైజేషను) ఆర్మ్డ్ రిజర్వు పోలీసుల శారీరక ధారుడ్యాన్ని, వివిధ తుపాకుల వినియోగం పట్ల అవగాహన పెంచుకోవడానికి, వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపర్చుకోవడానికి ఎంతగానో ఉపయోగపడిందన్నారు. ప్రస్తుత పరిస్థితులు, అవసరాల దృష్ట్యా ఈ మొబలైజేషనులో ఆర్మ్డ్ పోలీసులకి వ్యక్తిత్వ వికాసాన్ని, ఆరోగ్యాన్ని, ఆర్థిక స్థితులను మెరుగుపర్చేందుకు ప్రణాళికాయుతంగా కార్యక్రమాలను రూపకల్పన చేసామన్నారు. అనంతరం ఆర్మ్డ్ రిజర్వు పోలీసుల సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా ఎస్పీ "దర్బార్" కార్యక్రమాన్ని నిర్వహించారు. దర్బార్లో పోలీసు సిబ్బంది సంక్షేమానికి చేపట్టాల్సిన చర్యలు, విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలను, ఇబ్బందులను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకొనిరాగా, వాటి పరిష్కారానికి జిల్లా ఎస్పీ అక్కడికక్కడే చర్యలు చేపట్టడంతో సిబ్బంది తమ హర్షాన్ని వ్యక్తం చేసారు. పోలీసు ఉద్యోగుల కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఇచ్చే రుణాలపైవడ్డీని మరింత తగ్గించేందుకు, పార్వతీపురం మన్యం జిల్లాలో విధులు నిర్వహించే సిబ్బందికి ఎ.ఎస్.ఎస్. మంజూరు చేసేందుకు, సిబ్బంది లభ్యతను సమీక్షించి వీక్లీ ఆఫ్ అమలు చేసేందుకు, అనారోగ్య కారణాలతో విధులు నిర్వహించే సిబ్బంది తదితర సమస్యలతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి ఎస్పీ చర్యలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ ఎల్.శేషాద్రి, విజయనగరం ఇన్చార్జ్ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ట్రాఫిక్ డిఎస్పీ ఎల్.మోహనరావు, రిజర్వు ఇన్స్పెక్టర్లు, సిఐలు తదితరులు పాల్గొన్నారు.

కోరెడ్ల రమాప్రభను గెలిపించండి

గోడ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-బెలగాం: రానున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కోరెడ్ల రమాప్రభకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా పార్వతీపురం మన్యం జిల్లా ప్రజా సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పార్వతీపురం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కోరెడ్ల రమాప్రభను గెలిపించాలని కోరుతూ ప్రచార గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ వివిధ శాఖలలో పనిచేయుచున్న ప్రభుత్వ, కాంటాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి, వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం, విద్యా రంగం అభివృద్ధి మార్పుల కోసం, స్త్రీల అభ్యున్నతి కోసం కోరెడ్ల రమాప్రభని గెలుపుంచుకోవాలని, ఆ గెలుపు ద్వారానే ఉత్తరాంధ్ర అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని కనుక నిరంతరం కృషి చేస్తున్న సామాజిక కార్యకర్త, పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కోరెడ్ల రమాప్రభకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉద్యోగులకు, కార్మికులకు, పెన్షనర్లకు, నిరోద్యోగులకు, పట్టభద్రులకు కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి వై.మన్మధరావు, కోశాధికారి గొర్లి వెంకటరమణ, ఏఐటీయూసీ నాయకులు జీవన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, పెన్షనర్ల సంఘం నాయకులు మరిశర్ల సత్యంనాయుడు, మధ్యాహ్నం భోజనం నాయకులు శాంతి, తులసి, శ్రామిక మహిళా సంఘం నాయకులు వి.ఇందిరా, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు బి.సూరి బాబు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మామిడి శ్రీను, డివైఎఫ్ఐ నాయకులు బంటు ప్రవీణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు సింహాచలం, రాజు, రాజశేఖర్, ఎల్ఐసి పార్వతీపురం బ్రాంచ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కోరెడ్ల రమాప్రభను గెలిపించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మద్ది కృష్ణ పిలుపు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : పీడీఎఫ్ అభ్యర్థిగా పోటీ చేయుచున్న డాక్టర్ కోరెడ్ల రమాప్రభని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మద్ది కృష్ణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం, సిపిఐ, సిఐటియు, ఏఐటియుసి నాయకులతో కలిసి పట్టణంలోని మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, స్కూళ్లు, కాలేజీలలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్మినేని సూర్యనారాయణ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధి, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల సమస్యల పైన ప్రతిరోజు పోరాడుతున్న కోరెడ్ల రమాప్రభకి 250 కు పైగా ప్రజా సంఘాల మద్దతునిస్తున్నాయని గుర్తు చేశారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీచేస్తున్న డాక్టర్ రమాప్రభను మార్చి 13వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరుస నెంబర్ 11 ఎదురుగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి పీడీఎఫ్ అభ్యర్థిని గెలిపించాలని కోరా రు. అదేవిధంగా ఎంతోమంది త్యాగాలతో కట్టుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటుపరం చేయకుండా ఉక్కు ఫ్యాక్టరీ రక్షణ, బిఎస్ఎన్ఎల్, రైల్వే, ఎయిర్ పోర్టులు, బ్యాంకులు మొదలగు ప్రైవేటుపరానికి వ్యతిరేకంగా పోరాడే వ్యక్తి రమాప్రభ అని స్పష్టం చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక సమస్యలపైన ప్రతిరోజు పోరాడుతున్న రమాప్రభకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మద్ది కృష్ణ, నాయకులు మోపాడ మధు, షేక్ స్వామి, వాడపల్లి గోపి, సీపీఎం నాయకులు మద్దిల రమణ, ముత్యాలు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

పింఛనుదారుల అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-బెలగాం : రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ పింఛనుదారుల పలు అపరిష్కృత సమస్యల పరిష్కారం కోరుతూ దశలవారీ పోరాటంలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గంట జగన్నాథం, దొడ్లంకి గణపతిరావు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పెన్షన్ దారుల సంఘం పిలుపు మేరకు శుక్రవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కు, డిడి ట్రజరీ, ఏటిఓ, ఆర్డీఓ, తహసిల్దారు, పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావులకు తమ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి పంపవలసి నదిగా కోరుతూ వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ డిమాండ్లను, సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వానికి సిఫార్సు చేయవలసినదిగా కోరామని, పెన్షనర్లకు ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు 2018 జూన్ 1వ తేదీ నుండి బకాయి ఉన్న డిఆర్ ఎరియర్లు సత్వరం చెల్లించాలని, ఎరియర్లతో పాటు ప్రస్తుతం బకాయి ఉన్న డిఆర్ విడుదలకు ఉత్తర్వులు జారీ చేయాలని, 11వ పిఆర్సీ ఎరియర్లు వెంటనే చెల్లించాలని, పెన్షనర్లకు పే ఫిక్సేషన్ స్టేట్మెంట్స్ ఇవ్వాలని, 11వ పిఆర్సీలో ఉన్న పలు అసంబద్ధతల నవరణకు అనామలీస్ కమిటి ఏర్పాటు చేయాలని, 2023 జూన్ 1వ తేదీ నుండి నూతన వేతన సవరణలు అమలు చేయవలసి ఉన్నందున తక్షణం 12వ పే కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయాలని, ఇటీవల కాలంలో పెన్షన్ల చెల్లింపులో తీవ్రజాప్యం జరుగుతున్నందున పెన్షనర్లు ప్రతినెలా పెన్షన్‌కై ఎదురుచూడడంతో తీవ్ర మానసిక వత్తిడికి గురవుతున్నారని కావున ప్రతీనెల 1న పెన్షన్ జమ చేసేలా ఏర్పాట్లు చేయాలని, అన్ని వ్యాధులకు అమలు అయ్యేలా హెల్త్ కార్డుల పై కేష్ష్ ట్రీట్మెంటు అన్ని హాస్పిటల్‌లలో చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి సిఫార్సు చేయ వలసినదిగా కోరుతున్నా మన్నారు. అలాగే ప్రతీ నెల రెండవ సోమవారం జరగవలసిన నెలవారీ సమావేశాన్ని ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా ఈ నెల 3వ సోమవారంకు వాయిదా వేయడమైనదని పెన్షన్ దారులందరు గమనించవలసినదిగా కోరారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు ఆబోతుల త్రినాధం, ఆర్. తవిటినాయుడు, వెలగల సన్యాసినాయుడు, గొర్లి అప్పలరాజు, క్రిష్ణారావు, మనోరబాయ్ తదితరులు పాల్గొన్నారు.

వేడెక్కిన ఉత్తరాంధ్ర ...అందరి చూపులు విశాఖ ఎమ్మెల్సీ ఎన్నికల వైపే

ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యంత కీలకం కానున్న రెండోఓటు ముందంజలో పిడిఎఫ్...

గెలిచేందుకు అధికారపార్టీ ముమ్మర ప్రయత్నాలు టీడీపీ రెండో ఓటు మద్దతు ఎవరికీ లాభం?

విశాలాంధ్ర-పార్వతీపురం: మరో 48గంటల్లో ప్రారంభం కానున్న ఉమ్మడి శ్రీకాకుళం,విజయనగరం, విశాఖపట్నం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల వేడి తారాస్థాయికి చేరుకుంది. స్థానిక సంస్థల ఎన్నికలకంటే దీటైనరీతిలో ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్నికలు వాస్తవంగా చదువుకున్న పట్టభద్రులకు అయినప్పటికీ వారికంటే రాజకీయ నాయకులకే అన్నట్లు స్పష్టంగా అన్ని చోట్ల కనిపిస్తుంది. ఎన్నడూ లేనివిధంగా ఈఎన్నికలు నువ్వా...నేనా అన్నరీతిలో రాజకీయపక్షాలు తీసుకొని ఓటర్లచుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగిన సమయంలో గెలుపులో రెండోఓటు అత్యంత కీలకమైనదని విద్యావంతులు, మేధావులు చెబుతున్నారు. టీడీపీ రెండో ప్రాధాన్యత ఓటును పిడిఎఫ్ కు వేయాలని మద్దతు ప్రకటనవల్ల ఎవరికి లాభదాయకమో కూడా విశ్లేషణ జరుగుతుంది. 2018లో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఇక్కడ ఇదేపరిస్థితి తలెత్తగా అప్పటి అధికారపార్టీ టీడీపీ చాలెంజిగా తీసుకొని బీజేపీ తరపున పోటీ చేసిన అభ్యర్థి పివి మాధవ్ కు మద్దతు ప్రకటించింది. ఆయనను గెలిపిస్తే కేంద్రంనుండి అన్నివిధాలుగా సహకారం, రాష్ట్ర విభజన సమస్యలు పరిష్కారం, రాజదానికి నిధులు కేటాయింపు, ప్రత్యేక హెూదా తదితర అంశాల సాధనకు కేంద్రంలో ఉండే బీజేపీ సహకరిస్తుందని చెప్పి ఓటర్లను ప్రభావితం చేస్తూ గెలిపించారు.ఇప్పుడు భిన్నమైన పరిస్థితి కనిపిస్తుంది. విశాఖపట్టణంలో పరిపాలన ఉగాది నుండి ప్రారంభించాలని ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి జగన్ ఇప్పటికే పలుసార్లు ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ఇదేసమయంలో వచ్చిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థి, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్ ను గెలిపిస్తేనే పరిపాలనరాజధాని విశాఖపట్టణం ఉంటుందని నేతలు ప్రచారం ముమ్మరంగా చేస్తున్నారు. కానీ గతరెండేళ్లుగా పిడిఎఫ్ అభ్యర్థిగా డాక్టరు కోరెడ్ల రమాప్రభను ప్రకటనచేయడం, ఓట్లనమోదులో కీలక పాత్ర పోషించడం తదితర అంశాలతో పాటు వామపక్షాలు, ఇతర ప్రజా సంఘాలు పెద్దఎత్తున ఆమెకు మద్దతు ఇవ్వడం ద్వారా ఆమె గెలుపులోముందంజలో ఉన్నారని అందరూ చెబుతున్నారు. ఇదేసమయంలోవారికి టిడిపి రెండోఓటు మద్దతుప్రకటన, ప్రభుత్వంపై ఉద్యోగులు, ఎన్జీఓలు, తదితర ఉద్యోగ సంఘాల నాయకులు బయటపడకుండా పరోక్షంగా సహకారం అందిస్తారని తెలియడంవల్ల పిడిఎఫ్ గెలుపు ముమ్మాటికీ ఖాయమేనని సంకేతాలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో టీడీపీ పార్టీ నిలబెట్టిన వేపాడ చిరంజీవిరావు గెలుపుకు వారంతా అవిరామంగా కృషి చేస్తున్నారు. వైఎస్సార్సీపీ నుండి పోటీచేస్తున్న అభ్యర్థి సుధాకర్ గెలుపు తధ్యమని, రానున్న 48గంటల కాలం అత్యంత కీలకమని,ఈవ్యవధిలో అధికారపక్షం నాయకులంతా గెలుపుకోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తామని, ఎత్తుకు పైఎత్తు వేస్తూ ప్రయత్నాలు, ప్రణాలికలు ముమ్మరం చేస్తున్నారని స్పష్టంగా కనిపిస్తుంది. తామే ఎక్కువసార్లు పట్టభద్రులైన ఓటర్లను కలిశామని, ఖచ్చితంగా గెలిచి

తీరుతామని, ఎన్నడూ లేనివిధంగా స్థానిక ఎన్నికలు, శాసనసభ ఎన్నికలు కంటే దీటైన ప్రచారాన్ని చేశామన్నారు. దీంతోపాటు ఓటర్లు చేర్పులో ఎక్కువమంది తాము చేర్పించిన ఓటర్లే ఎక్కువమంది ఉన్నారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనా ఈనెల 13న జరగనున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు మాత్రం రానున్న సాధారణ ఎన్నికలపై ఖచ్చితంగా ప్రభావం చూపడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 37మంది పోటీ చేస్తున్న ఈఎన్నికలలో 2లక్షల 87వేల మంది విద్యావంతులైన ఓటర్లు ఇచ్చేతీర్పు 2024లో జరగనున్న సాధారణ ఎన్నికలపై ఖచ్చితంగా ప్రభావం చూపడంజరుగుతుంది. దీన్నిదృష్టిలో పెట్టుకొని అధికార పార్టీ వైఎస్ఆర్సీపీ, ప్రతి పక్షపార్టీ టీడీపి, వామపక్షాలు ఇతర ప్రజా సంఘాలు, బీజేపీలు ఎన్నడూ లేనివిధంగా ప్రచారాన్ని నిర్వహించారు. రానున్న 48గంటల్లో విద్యావంతులను ఏరకంగా ఇంకా ప్రభావితం చేస్తారో లేదంటే ఇంకా ఏమైనా మార్పులు జరుగుతాయో వేచి చూడాలి.

తెలుగు యువత విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-జామి: మండలంలోని పలు గ్రామాల్లో మండల తెలుగు యువత అధ్యక్షుడు రాయవరపు శంకర్రావు ఆధ్వర్యంలో టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి డా.వేపాడ చిరంజీవి రావు విజయం కోసం విస్తృత ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించారు. మాజీ జెడ్పిటిసి బండారు పెద్దబాబు ఆధ్వర్యంలో తెలుగు యువత ముఖ్య నేతలు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి పట్టభద్రులను కలుసుకు న్నారు. టిడిపి అభ్యర్థికి ఎందుకు ఓటు వేయాలో వారికి వివరించారు. రాష్ట్రంలో వైసిపి దౌర్జన్య కాండను ఇకపై కొనసాగించేందుకు సహకరించ వద్దని కోరారు. చిరంజీవి రావు విజయంతో తెలుగుదేశంపై ప్రజల తమ అభిమానాన్ని మరోసారి నిరూపించుకోవాల్సిన అవసరం వచ్చిందన్నారు. తెలుగు యువత నాయకుల ప్రచారానికి గ్రామాల్లో మంచి స్పందన రావడంతో పార్టీ క్యాడర్ ఆనందం వ్యక్తం చేసింది.

గెడ్డలుప్పిలో డీఐఓ ఆధ్వర్యంలో 'ఫ్యామిలీ డాక్టర్'

విశాలాంధ్ర -బెలగాం: సీతానగరం మండలం గెడ్డలుప్పి గ్రామంలో నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డా. టి.జగన్మోహనరావు సందర్శిం చారు. ఒపి నిర్వహణ రికార్డులను, రక్త పరీక్షలను, దీర్ఘ కాలిక రోగుల తనిఖీల పర్యవేక్షణ కార్డులను పరిశీలించారు. గ్రామంలో వైద్య సేవలు వినియోగించుకున్న వారి వివరాలను పక్కాగా రిజిష్టర్లలో నమోదు చేయాలని, ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు అందుకొన్నవారిని, కదలలేని స్థితిలో ఉన్న వారిని ఆరోగ్య పర్యవేక్షణ చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. గ్రామంలో ముందురోజునే ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం నిర్వహణ గురించి ప్రజలకు తెలియజేయాలని తద్వారా వైద్యసేవలను ప్రజలందరూ వినియోగించుకోగలరన్నారు. అనంతరం గృహ సందర్శన చేసి ఆరోగ్య పర్యవేక్షణ చేసి ప్రజలకు తగు సూచనలు, సలహాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పి. ఉషారాణి, వైద్య సిబ్బంది, 104 సిబ్బంది దుర్గాప్రసాద్, ప్రసాద్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యాసంస్థల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లతో సమావేశమైన ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి : ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతం రాజు సుధాకర్ తరపున శుక్రవారం ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ముమ్మరంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేశారు. పట్టణంలో గల అభ్యుదయ, రవీంద్ర భారతి, విజేత పాఠశాలలు, వాసు జూనియర్ కళాశాల, సత్యసాయి జూనియర్ కళాశాల, ఎస్ఎస్ఎస్ డిగ్రీ కళాశాలల్లో గల ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటర్లతో ఆయన సమావేశమయ్యారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటువేసి అత్యధిక మెజా రిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాల నాయుడు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు, పట్టణ జేసిఎస్ కన్వీనర్ రేజేటి ఈశ్వరావు (విస్సు)బొబ్బిలి మండల జేసిఎస్ కన్వీనర్ తమ్మిరెడ్డి దామోదర్, తూముల బంగారు రాణి పాల్గొన్నారు.

సమస్యలను ప్రభుత్వానికి నివేదించాలని పెన్షనర్ల సంఘ సభ్యులు ఎమ్మెల్సీకి వినతి

విశాలాంధ్ర -శృంగవరపుకోట: విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న మెడికల్ బిల్లుల బకాయిలు, పీఆర్సీ, డీఆర్ ఎరియర్లు వంటి సమస్యలను ప్రభుత్వానికి నివేదించి పరిష్కారానికి కృషి చేయాలని తాలూకా పెన్షనర్ల సంఘ సభ్యులు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుని శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ తప్పనిసరిగా విశ్రాంత ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు బైరాగిరాజు, సూరిబాబు, ఎస్.అప్పారావు, శంకరరావు, సత్యం, రామ నారాయణరావు, అంబటి సూర్యనారాయణ, కృష్ణమూర్తి, నానిగిరి రమనాజీ, వల్లయ్య, కృష్ణమ నాయుడు పాల్గొన్నారు.

వ్యవసాయం లాభసాటి కావాలి

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలి జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్

విశాలాంధ్ర-విజయనగరం: వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా చేయాల్సిన అవసరం ఉందని, దీనికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ అన్నారు. మారుత్ కంపెనీ తయారు చేసిన వ్యవసాయ డ్రోన్ ఎజి365 అగ్రికాప్టర్ పై, గాజులరేగ వ్యవసాయ పరిశోధనా స్థానంలో నాబార్డ్ ఆధ్వర్యంలో శుక్రవారం వర్క్‌షాప్ నిర్వహించారు. కంపెనీ ప్రతినిధులు ఈడ్రోన్ గురించి వివరించి, పొలంలో ఎగురవేసి, ఎరువులను పిచికారీ చేసే విధానాన్ని ప్రయోగాత్మకంగా చూపించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జెసి మయూర్ అశోక్ మాట్లాడుతూ, వ్యవసాయంలో ఉత్పత్తి, ఉత్పాధకత పెరగాలంటే, కొత్త పద్దతులను, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాల్సి ఉంటుందని అన్నారు. ఆధునిక పరిజ్ఞానాన్ని, సాంకేతికతను వ్యవసాయానికి వినియోగించడం వల్లే విదేశాల్లో వ్యవసాయ ఉత్పత్తులు గణనీయంగా పెరిగాయని, మనకంటే రెట్టింపు ఉత్పత్తి జరుగుతోందని చెప్పారు. మన దగ్గర కొత్త పద్దతులను, ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించడమే కాకుండా, మార్కెటింగ్ సౌకర్యాలను మరింత మెరుగుపర్చాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. చిన్న, సన్నకార రైతులు తమ ఉత్పత్తులకు తగిన గిట్టుబాటు ధర రావాలంటే, రైతు సంఘాలుగా ఏర్పడాలని సూచించారు. దీనివల్ల బేరం ఆడే శక్తి పెరుగుతుందన్నారు. రైతులు సమీకృతం కావాలని, రైతు సంఘాలు మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. పంటలను ప్రాసెస్ చేయడం, ప్యాకేజ్ చేయడం ద్వారా, వాటికి అదనపు విలువ సమకూరుతుందని, తద్వారా చక్కని గిట్టుబాటు ధరలను పొందవచ్చునని జెసి సూచించారు. డ్రోన్ లాంటి ఖరీదైన పరికరాలను కొనుగోలు చేయాలంటే, చిన్నసన్నకార రైతులకు సాధ్యం కాదని, సంఘంగా ఏర్పాటై కొనుగోలు చేస్తే అందరికీ ఉపయోగపడుతుందని అన్నారు. వివిధ ప్రభుత్వ సంస్థలు, వ్యవసాయ శాఖల నుంచి ఆర్థిక సహకారంతో డ్రోన్‌లు, ఇతర వ్యవసాయ యంత్ర పరికరాలను కొనుగోలు చేసుకోవచ్చునని అన్నారు. ఇటువంటి ఆధునిక యంత్ర పరికరాలవల్ల వ్యవసాయానికి అయ్యే పెట్టుబడి తగ్గుతుందని, డబ్బు, సమయం కూడా ఆదా అవుతుందని సూచించారు. ప్రయోగాత్మకంగా మండలానికి మూడు డ్రోన్‌లను అందజేయాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించిందని జెసి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి కె.టి.రామారావు, డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, నాబార్డు డిడిఎం నాగార్జున, శ్రీనివాసరావు తదితర వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు, రైతు సంఘాలు, వ్యవసాయ విద్యార్థులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ లెండి కళాశాల పేర్‌వెల్ డే

విశాలాంధ్ర-భోగాపురం: స్థానిక శ్రీ లెండి కళాశాల ఫేర్వెల్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. భోగాపురం కాకర్లపూడి శ్రీనివాసరాజుకు చెందిన ఫామ్ హౌస్ లో శుక్రవారం శ్రీ లెండి కళాశాల సీనియర్ విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్ ఆధ్వర్యంలో వీడుకోలు ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా వైఎస్సార్ కేంద్ర సి ఇ సి సభ్యులు కాకర్లపూడి శ్రీనివాసరాజు, ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ లక్ష్మి నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత నైపుణ్యాలను పెంచుకొంటూ లక్ష్యం వైపు దూసుకు పోవాలన్నారు. అలాగే తల్లితండ్రులను గౌరవిస్తూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ కిరణ్ మాట్లాడుతూ ఈ కళాశాలలో చదువుతున్నపిల్లలు ఒక్క చదువులోనే కాకుండా అన్నిరంగాలలో శిక్షణ ఇస్తున్నామని తెలుపుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని భవిశ్యత్ ను బంగారుమయం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అతిధులు శ్రీనివాస విద్యా సంస్థల ఛైర్మన్ పతివాడ రమణ, జె వి ఎస్ జూనియర్ కళాశాల ఎం ఎస్ ఎం రాజు, వివిధ కళాశాలల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-భోగాపురం :మండలంలో సర్పంచ్ ఉప్పాడ శివారెడ్డి ఆధ్వర్యం లో అమటాం రావివలస పంచాయతీ, రావివలస గ్రామంలో సచివాలయం వద్ద శుక్రవారం లక్ష్మి ఐ క్లినిక్ మరియు ఆప్టికల్స్ సవరవిల్లి వారు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.కంటి సమస్యలు ఉన్నవారికి ఉచితంగా కంటి పరీక్షలు చేయడంతో పాటు అవసరాన్ని బట్టి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా శస్త్ర చికిత్సలు చేస్తామని తెలిపారు . కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమం లో పంచాయితీ కార్యదర్శి స్వర్ణ, ఉప సర్పంచ్ నడుపూరు సత్యన్నారాయణ నాయుడు, వార్డ్ మెంబర్లు పువ్వల పైడిరాజు, వెంపాడ గురువులమ్మ,జోగ రాములమ్మ,పెరెంట్స్ కమిటీ చైర్మన్ బండారు సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

లైంగిక వేధింపులకు పాల్పడితే కారాగార శిక్ష...

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: ఆడపిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన కారాగారా శిక్ష తప్పదని సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బిహెచ్వి లక్ష్మి హెచ్చరించారు. మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం వీటి అగ్రహారం సచివాలయంలో ఆడపిల్లలపై జరుగుతున్న లైంగిక వేధింపుల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ ఆడపిల్లలు దగ్గరి బంధువులు, తెలిసిన వ్యక్తుల వలన లైంగిక వేధింపులకు గురవుతున్నారని, వారిపట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయు లు జాగ్రత్త వహించాలని ఆడపిల్లను సంరక్షించాలని తెలిపారు. విద్య, ఉపాధి అనంతరం వివాహం గురించి తల్లి దండ్రులు ఆలోచించాలని సూచించారు. మహిళా రిసోర్స్ పర్సన్, సీనియర్ న్యాయవాది పి.వి. వరలక్ష్మి మాట్లాడుతూ ఆడపిల్ల విద్య, వైద్య, రక్షణ, రవాణా సేవా రంగాలలో పురుషులతో సమానంగా సేవలని అందిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, రూరల్ పోలీససులు, అంగన్వాడీ, సభ్యులు, గ్రూప్ సభ్యులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మరొకని పరిస్థితి విషమం

విశాలాంధ్ర-వేపాడ:ఆనందపురం-దేవరాపల్లి రహదారిలోని వేపాడ మండలం సంజీవ మెట్ట గ్రామం వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు బైకులు ఢీకొనగా ఒకరు మృతి చెందాగా.మరొకరు పరిస్థితి విషమంగా ఉంది. వివరాల్లోకి వెళ్ళగా స్థానికులు పోలీసులు అం దించిన సమాచారం మేరకు దేవరాపల్లి మండలం ఏ కొత్తపల్లి పంచాయతీ శివారు సంజీవపురం గ్రామానికి చెందిన కోటాన అప్పల నాయుడు(48)తన ద్విచక్ర వాహనంపై దేవరాపల్లి వెళ్లి తిరిగి వస్తుండగా, లక్కరాజు సాయి అనే వ్యక్తి ఆనందపురం నుండి ఎదురుగా వచ్చి బలంగా ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనాలు నుజ్జునుజై అప్పలనాయుడుకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108 సిబ్బందికి సమాచారం అందించగా. సంఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది కోటపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యాధికారి అప్పలనాయుడు మృతిచెందినట్లు నిర్ధారించారు. గాయాలపాలై పరిస్థితి ఆందోళనకరంగా ఉన్న ద్వారపరెడ్డి నాయుడు(45)ను మెరుగైన వైద్యం కోసం విశాఖ కెజిహెచ్ కు తరలించారు. విషయం తెలుసుకున్న వల్లంపూడి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతుని భార్య లక్ష్మి ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం శృంగవరపుకోట ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్సై కే. రాజేష్ తెలిపారు.

క్షయవ్యాధి పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలి

జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ శ్యాంకుమార్

విశాలాంధ్ర-సాలూరు టౌన్: క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలి అని జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ శ్యాం కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం సాలూరు పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించడం జరిగింది. అనంతరం ఆశావర్కర్స్ ఏఎన్ఎంతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. క్షయవ్యాధిపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాలని వారికి అవగాహన కల్పించవలసిన బాధ్యత మన మీద ఉందన్నారు. కావున మార్చి 24 న ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సులు ప్రతి వార్డు, గ్రామ స్థాయి లో నిర్వహించల్సిందిగా చెప్పడం జరిగింది.అలాగే క్షయ వ్యాధి అనుమానితులను గుర్తించి వెంటేనే కఫము పరీక్షలు చేయించాలి సిబ్బందికి చెప్పడం జరిగింది.ఆసుపత్రిలో ఉన్న రికార్డులను పరిశీలించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమములో డాక్టర్ వేణుగోపాల్ సూపర్డెంట్, డాక్టర్ రత్నకుమారి ఆర్ఎంవో, డాక్టర్ సురేష్ చంద్రదేవ్, నరేష్ టీవీ సూపర్వైజర్, మరియు ఆశ వర్కర్స్, ఏఎన్ఎం పాల్గొన్నారు.

జన్నివలస-నేరేళ్లవలస వరకు తారు రోడ్డు పనులు

జేఈ రమేష్ నాయుడు

విశాలాంధ్ర-రామభద్రపురం : జన్నివలస జంక్షన్ నుంచి నేరేళ్లవలస వరకు రెండు కోట్ల 80 లక్షల రూపాయలతో తారు రోడ్డు పనులను నిర్మించడం జరిగిందని పంచా యతీరాజ్ జూనియర్ ఇంజనీరు రమేష్ నాయుడు తెలిపారు. ఇటీవల విశాలాంధ్రలో మెటల్ వేసి తారు వేయడం మరిచారు. అనే శీర్షికను విశాలాంధ్రలో ప్రచురించడం తో అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ఈ తారు రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగింది . పనులు ఆరు నెలల క్రితం ప్రారంభించి మెటల్ వేసి ఉంచారు. రెండు రోజుల క్రితం తారు రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ పనులు జాతీయ ఉపాధి హామీ నిధులు కింద చేపట్టడం జరిగిందని తెలిపారు. అలాగే నాలుగు కల్వర్టులు నిర్మించాల్సి ఉందని కొద్ది రోజుల్లో కల్వర్టు పనులు కూడా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అలాగే తారు రోడ్డు నిర్మాణం జరగడంతో నేరల్ల వలస,జన్నివలసా, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ ను గెలిపించండి

పట్టభద్రులకు ఎమ్మెల్యే కడుబండి పిలుపు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయనటువంటి అభివృద్ధి, సంక్షేమ పథకాలను వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని, విశాఖ పరిపాలనా రాజధాని అయి ముఖ్యమంత్రి పాలన సాగిస్తే మన విశాఖపట్నం, ఉత్తరాంధ్ర జిల్లాలు అభివృద్ధి చెందుతాయనే విషయాన్ని పట్టభద్రులు గుర్తించి ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ ని గెలిపించాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఎస్.కోట పట్టణంలోని జూనియర్ కళాశాల, శ్రీనివాసకాలనీ, గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే కడుబండి, నియోజకవర్గ పరిశీలకులు తైనాల విజయకుమార్, మాజీ ఎమ్మెల్యే శోభ హైమావతి తదితరులు పర్యటించి పట్టభద్రులను కలిసి సీతంరాజు సుధాకర్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వ్యాపారవేత్తగా వేలాదిమందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూనే సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని, అటువంటి మంచి వ్యక్తికి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే కడుబండి వెంట రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ వాకాడ రాంబాబు, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షుడు, ఎస్.కోట ఉప సర్పంచ్ మోపాడ కుమార్, వార్డు సభ్యులు మజ్జి శేఖర్, కోసూరు భారతి, గనివాడ శ్రీను, ఎంపీటీసీ కదారి అప్పయ్య నాయకులు మోపాడ కోటి, కోటాన పాల్ కుమార్, పొలమరశెట్టి రామకృష్ణ, మోపాడ ఈశ్వరరావు, కదారి జయశంకర్, గణేష్, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి బలపర్చిన అభ్యర్థికి ఓటువేయాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: పట్టభద్రులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న వైసిపి బలపర్చిన అభ్యర్థికి ఓటు వేయాలని వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ అన్నారు. నెల్లిమర్ల మండలం కొండగుంపాంలో శుక్రవారం సర్పంచి పతివాడ అప్పన్నతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతంరాజు సుధాకర్ కి మొదట ప్రాధాన్యత ఓటు వేయాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు పతివాడ రాజారావు, నాయకులు రెడ్డి సన్యాసినాయుడు, పతివాడ గోపి కన్వీనర్లు పతివాడ సత్యనారాయణ, నడిపేన రాము, తదితర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి చిరంజీవి రావుని గెలిపించాలి

టీడీపీ ఆత్మీయ సమ్మేళనంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావుని గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పిలుపునిచ్చారు. శృంగవరపుకోట పట్టణంలోని సుబ్బిరామిరెడ్డి కళ్యాణ మండపంలో శుక్రవారం పట్టభద్రుల ఎన్నికల ప్రచారం లో భాగంగా టీడీపీ శ్రేణులతో మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాసనమండలిలో సాధారణంగా మేధావుల వర్గానికి చెందిన సభ్యులను ఎన్నుకోబడాలని సూచించారు. టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావుకి ఉద్యోగులు, నిరుద్యోగ గ్రాడ్యుయేట్స్ అందరూ మద్దతును పలకాలన్నారు. రాష్ట్రంలోనూ, ఉత్తరాంధ్ర ప్రజలకు జరు గుతున్న ఇబ్బందులను, అన్యాయాలను, జగన్ రెడ్డి అరాచక పరిపాలనను దృష్టిలో పెట్టుకొని ఉద్యోగస్తులు, నిరుద్యోగ పట్టభద్రులు అందరూ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావుకి మొట్ట మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రం బాగుపడాలన్న, కొత్త పరిశ్రమలు రావాలన్న, నిరుద్యోగ పట్టభద్రులకు ఉపాధి అవకాశాలు కావాలన్నా, ప్రవేట్, ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు రావాలన్నా, పెన్షనర్లలకు కోతలు లేకుండా పెన్షన్ అందాలన్నా, డ్వాక్రా మహిళలకు, ఆడపడుచులకు వడ్డీలేని ఋణాలు, బీసీ, ఎస్సి, మైనారిటీలుకు కార్పొరేషన్ ద్వారా సంక్షేమ పథకాలు అందాలన్నా ముఖ్యమంత్రిగా చంద్ర బాబు నాయుడు అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, మాజీ వైస్ ఎంపీపీ నానిగిరి రమణాజీ, ఎస్.కోట గ్రామ కమిటీ అధ్యక్షులు కొనదల మల్లేశ్వరరావు, క్లస్టర్ ఇంఛార్జ్ లు ఇందుకూరి శ్రీను రాజు, కాపుగంటి శ్రీనివాసు, మాజీ ఎంపీటీసీ లు బీశెట్టి అరుణ, దేవుపల్లి ప్రభ, గనివాడ లక్ష్మి, గన్ను బంగారమ్మ, ఐటిడిపి రాష్ట్ర సెక్రెటరీ చెక్కా కిరణ్ కుమార్, నియోజక వర్గ తెలుగు యువత అధ్యక్షులు వాకాడ బాల ఈశ్వర్ భరత్ (బాలు) తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు ఖాయం..

టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి అప్పల బుచ్చిరాం ప్రసాద్

విశాలాంధ్ర-వేపాడ: వైసీపీ పాలనతో విసిగి వేసారిన పట్టభద్రులైన యువత టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావును గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల అప్పల బుచ్చిరాం ప్రసాద్ అన్నారు.మండలంలోని వీలుపర్తి గ్రామంలో శుక్రవారం టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇవ్వండంటూ అడిగిన జగన్మోహన్ రెడ్డి మాటలు నమ్మి ప్రజలు గెలిపిస్తే రాష్ట్రాన్ని అన్ని రంగాలలో దివాలా తీయించడమేకాకుండా ఉద్యోగులకు నెల నెలా జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందన్నారు. అలాగే బెల్ట్ షాపులు తొలగించడమే కాకుండా మద్య నిషేధం పూర్తిగా అమలు చేస్తామని హామీ ఇచ్చిన జగన్ ఇపుడు చేతులెత్తేసారని ఆయన విమర్శించారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించడం వల్ల అభివృద్ధి కుంటుపడడం, అప్పులపాలు కావడం వల్ల ధరలు పెరిగి ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారన్నారు.పట్టభద్రులైన యువత వేపాడ చిరంజీవిరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోళ్ల అప్పల బుచ్చిరాం ప్రసాద్ కోరారు. అలాగే మండల పార్టీ ఉపాధ్యక్షుడు పోతల వెంకటరమణ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటు హక్కు వినియోగంపై యువతకు అవగాహన కల్పించారు.ఈ ప్రచారంలో గ్రామ టీడీపీ పెద్దలు గోకేడ అచ్చం నాయుడు (మద్దాల), గోకేడ నాగభూషణం, ఏడువాక గణేష్,పచ్చికూర జోగినాయుడు, కొప్పల అప్పారావు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి,నిరుజోగి అమ్మతల్లినాయుడు, గుంటపల్లి దేముడు నాయుడు, బోజంకి మహేష్ గోకేడ సత్యం, దేక్కదేముడు నాయుడు,గుమ్మడి గణేష్, రంది మహేష్, గొర్రుపోటు రాము, ప్రసాద్, బుద్ధిగనాగరాజు, నిరుజోగి బంగారునాయుడు, కోలా అప్పలసత్యం, గుడివాడ శ్రీను, కోన సత్యం,ఏడువాక రామకృష్ణ, జోన్నపల్లి వెంకటరమణ, చిటికిరెడ్డి అవతారం , వేచలపు ముత్యాల నాయుడు, జామి అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపునకు వైసీపీ, టిడిపి విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-కొత్తవలస: ఎమ్మెల్సీ అభ్యర్థులు గెలుపునకు వైసీపీ, టిడిపి పార్టీల నాయకులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. పట్టభద్రుల వైసీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపునకు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు గ్రామాల్లో పట్టభద్రుల ఇంటింటికి వెళ్లి వైసీపీ అభ్యర్థి గెలుపు కు మద్దతు ఇవ్వాలని, మొదటి ప్రాధా న్యత ఓటు సుధాకర్ కు వేయాలని కోరుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రయివేటు విద్యా సంస్థల్లో పనిచేస్తున్న పట్టభద్రులను, న్యాయవాదులను కలసి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మద్దతుగ వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని కోరుతున్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం వెలమ సంక్షేమ సంఘ ఛైర్మన్ నెక్కల నాయుడుబాబు, జడ్.పి.టి.సి. నెక్కల శ్రీదేవి, నీలంశెట్టి గోపమ్మ, గొరపల్లి శివ, ఒబ్బిన నాయుడు, వైకాపా నాయకులు గ్రామాల్లో విస్తృత ప్రచారం చేస్తున్నారు. అదేవిధంగా టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉన్న వేపాడ చిరంజీవిని గెలిపించాలని స్థానిక మాజి ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, గ్రామాల్లో ప్రచారం చేస్తున్నారు. లాయర్లను, ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల్లో పనిచేస్తున్న పట్టభద్రులను విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ బి.సి.సెల్ ఉపాధ్యక్షుడు బొబ్బిలి అప్పారావు కలిసి టిడిపిని గెలిపించాలని కోరారు. టీడీపీ నాయకులు గొంప కృష్ణ , గొరపల్లి రాము, కోళ్ల శ్రీను, కనకాల శివ, కోరుపోలు అప్పారావు తదితర నాయకులు టిడిపి అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తున్నారు.

మెట్ట మగ్గూరులో పదాలమ్మ గుడి ప్రతిష్ట

విశాలాంధ్ర-వంగర : మండలంలో మెట్ట మగ్గూరు, గ్రామంలో గత అర్ధరాత్రి 10.40 గంటలకు మొదలు పెట్టి,వేదమంత్రాలతో పాదాల మ్మ గుడి ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వేకువన 4 గంట లకు వరకూ కార్యక్రమాన్నినిర్వహించారు.గ్రామంలో దత్తి వారి కుటుంబాలు వారు సుమారుగా 25 కుటుంబాల వారు ప్రతీ యేదాది పదాలమ్మ తల్లి పండగనుచేస్తుండటం ఆనవాయితీగా వస్తుంది. ఇంతవరకూ మెట్ట మగ్గూరు గ్రామం కొత్తగా ఇక్కడ నిర్మించుకొన్నారు.ఈమెట్టమగ్గూరు,ఓని మగ్గూరు,రెండు గ్రామాల వారు,పాతగ్రామంలో మగ్గూరు గ్రామంగా ఉండేది.మడ్డువలస ప్రాజెక్టులో ముంపు గ్రామాల్లో మొట్ట మొదటిగ్రామం,ఈ మగ్గూరు గ్రామం. ముంపు గ్రామాల్లో మొదటి గ్రామం అయినందున2000 వ సంవత్సరంలో పాతమగ్గూరు గ్రామం నుండి,గ్రామస్థులందరూ బయటకు వచ్చేశారు.పాతగ్రామంలో ఒకటిగా ఉన్నటు ఈ మగ్గూ రు గ్రామస్థులు బయటకువచ్చేసరికి,రెండు గ్రామాలు గా విడిపోయారు. మెట్ట మగ్గూరు గ్రామం గాను,ఓని మగ్గూరు లుగా,రెండుచోట్ల,రెండుగ్రామాలుగాఏర్పటు చేసుకొన్నారు.ప్రస్తుతం, కొత్తగా మెట్ట మగ్గూరు గ్రామంలో నూతనంగా దత్తి వారి కుటుంబాల అన్నియుఏకమై,గుడి నిర్మాణానికిఅవసరమైన నిధులు కూడ బెట్టి, పాదాలమ్మ గుడిని నిర్మించి, ప్రాష్టించారు. ప్రతిష్ఠకార్యక్రమంపూర్తియినతరువాతను వారుగ్రామంలో నే కాకుండా,చుట్టు పక్కల గ్రామాల వారికి సుమారుగా 2000 మందికి అన్న సమారాదన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో దత్తివారి కుటుంబాలు,గ్రామపెద్దలు,గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు : డీఎంహెచ్ఒ

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: ఎండలు తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బ తగలకుండా రాబోవు మూడు నెలల సమయంలో ప్రజలకు కొన్ని జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్వి రమణకుమారి తెలిపారు. ప్రధానంగా పిల్లలు, గర్భిణీ లు, వృద్ధులు వడదెబ్బకు తగలకుండా చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సాధ్యమైనంత వరకు ఉదయం,సాయంత్రం సమయంలో తప్ప ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో పనులు మానుకోవాలని తెలిపారు. అత్యవసర సమయంలో తప్ప ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో నీడలో ఉండేలా జాగ్రత్త పాటించాలని పేర్కొన్నారు.ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో బయటకు వస్తే పలుచగా ఉండే తెల్లని వస్త్రాలను ధరించడంతో పాటు తలపై టోపీ లేదా తలపాగా వేసుకొని గొడుగు నీడలో నడవాలని సూచించారు. వడదెబ్బ తగలకుండా ఉండాలంటే ఉప్పు కలిపిన నిమ్మరసం లేదా మజ్జిగ, కొబ్బరినీళ్ల వంటి ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవడం శ్రేయస్కరమని చెప్పారు. ఇంటి నుంచి బయటకు వెళ్లే ముందు తప్పనిసరిగా ఒక గ్లాస్ మంచి నీటిని తీసుకోవాలని, ఎండలో నుంచి వచ్చిన వెంటనే కొద్ది నిమిషాలు తర్వాత చల్లని పానీయాలు ఏవైనా తీసుకోవాలని అన్నారు. చిన్నపిల్లలు, గర్భిణీలు, వృద్ధులు ఎండ దెబ్బ తగలకుండా జాగ్రత్త వహించాలని అన్నారు.

వడదెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తలు : వడదెబ్బ తగిలిన వ్యక్తిని నీడలో ఉంచి తడిగుడ్డతో శరీరమంతా తుడవాలి. వడదెబ్బ తగిలి వ్యక్తి కోలుకొని పక్షంలో చల్లని వాతావరణంలో ఉంచి, సమీపంలో ఉన్న ఆసుపత్రిలో చేర్పించి చికిత్సను అందజేయాలి. సాధ్యమైనంత వరకు చల్లని నీళ్లు, మజ్జిగ, కొబ్బరినీళ్లు, ఓ ఆర్ ఎస్ ఎక్కువగా తాగించాలి.

చేయకూడని పనులు : ఎండలు ఎక్కువగా ఉన్న సమయంలో సాధ్యమైనంతవరకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు బయటకు రాకుండా ఉండాలి. అత్యవసర పరిస్థితుల్లో బయటకు రావాల్సి వస్తే ఎండ తగలకుండా టోపీ, తలపాగా లేదా గొడుగును వాడాలి. నల్లని దుస్తులు ధరించరాదు. ఎండలో నుంచి వచ్చిన వెంటనే తీపి పదార్థాలు తినకూడదు. వడదెబ్బ తగిలిన వ్యక్తి కోలుకోకుండా అపస్మార్క స్థితిలో ఉంటే ద్రవాహారం ఇవ్వకూడదు.